వినాయక నిమజ్జనానికి అంతా సిద్ధం

- ఏర్పాట్లు పర్యవేక్షించిన కమిషనర్ ఎన్.మౌర్య

తిరుపతి కార్పొరేషన్, ఆగస్టు 26 ప్రభాతవార్త : వినాయక సాగర్‌లో నిమజ్జనానికి జరుగుతున్నీ అన్ని ఏర్పాట్లు పక్కాగా పూర్తి చేస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. వినాయక సాగర్‌లో జరుగుతున్న ఏర్పాట్లను పోలీస్, నగరపాలక సంస్థ, తుడా అధికారులతో కమిషనర్ మంగళవారం సాయంత్రం పరిశీలించారు. అన్ని ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వినాయక విగ్రహాల నిమజ్జనానికి వినాయక సాగర్‌లో పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. పిల్లలు పెద్దలు అందరూ వచ్చి ఎటువంటి ఇబ్బందులూ లేకుండా నిమజ్జనం చేసేందుకు తగు చర్యలు చేపడుతున్నామని అన్నారు. విగ్రహాలు ఏర్పాటు చేసే వారందరూ ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుంటే ఆయా మార్గాల్లో రద్దీ లేకుండా, సాగర్ వద్ద సాఫీగా నిమజ్జనం చేసేందుకు వీలుంటుందని అన్నారు. విగ్రహాల నిమజ్జనానికి క్రేన్లు ఏర్పాటు చేస్తున్నామని, గజ ఈతగాళ్లు అందుబాటులో ఉంచామని అన్నారు. తెప్పలను కూడా పరిశీలించాలని అన్నారు. అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, మానిటర్ల ద్వారా సిబ్బంది నిత్యం పర్యవేక్షణ చేయడం జరుగుతుందని అన్నారు. నిమజ్జనానికి వచ్చే వారు సూచించిన మార్గాల్లో వచ్చి వెళ్లాలని అన్నారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయం చేసుకుని చవితి వేడుకలు విజయవంతం చేయాలని అన్నారు. ప్రజలందరూ అధికారులకు సహకరించాలని పిలుపునిచ్చారు. కమిషనర్ వెంట

డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, తుడా ఈఈ రవీంద్ర, డీఎస్పీ భక్తవత్సలం, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈలు రమణ, లలిత, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, నిమజ్జన కమిటీ చైర్మన్ సామంచి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

గణపయ్య బ్రహ్మోత్సవాలకు... సర్వం సిద్ధం

-వేకువ జామున 3 గంటల నుండే దర్శనం-నేడు స్వామివారికి మంత్రి పట్టు వస్త్రాల సమర్పణ

ఆలయ అలంకరణకు సిద్ధం చేస్తున్న పుష్పాలంకరణ

కాణిపాకం, ఆగస్టు 26 ప్రభాతవార్త: సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారి బ్రహ్మోత్సవాలకు దేవస్థానం సర్వం సన్నద్ధమైంది. కాణిపాకం దేవస్థానంలో బుధవారం నుండి సెప్టెంబర్ 16 వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఆన్వేటి మండపం, సుపథ మండపంలలో రంగవల్లికలను అందంగా తీర్చిదిద్దారు. ఉత్సవాల సందర్భంగా భక్తులందరికి త్వరితగతిన దర్శనం కల్పించేందుకు వీలుగా సామాన్య భక్తులతో పాటు విఐపీలకు, చంటిబిడ్డల తల్లులకు, వికలాంగులకు, ఉభయదారులకు ఆలయం వద్ద వేర్వేరుగా ప్రత్యేక క్యూలైన్లను సిద్ధం చేశారు. ప్రసాదాలు అందించేందుకు వీలుగా సుమారు 70 వేల లడ్డూ, ప్రసాదాలను సిద్ధం చేసి వుంచారు.

విద్యుత్తు కాంతుల్లో ఆలయం

వినాయక చవితి సందర్భంగా ఉభయదారులచే బుధవారం వేకువజామున స్వామివారికి ప్రత్యేక అభిషేకం అనంతరం 3గంటల నుండి భక్తులకు ఆలయంలో స్వామివారి దర్శనం కల్పించను న్నారు. బ్రహ్మోత్స వాలను వైభవంగా నిర్వహించడానికి దేవస్థానం ఈఓ పెంచల కిషోర్ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేపట్టారు. ఇదిలా వుండగా వినాయచవితి సందర్భంగా స్వామివారికి ప్రభుత్వం తరపున రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి పట్టువస్త్రాలను సమర్పించనున్నారు.

ఆలయ అలంకరణకు సిద్ధం చేస్తున్న పుష్పాలంకరణ:

బ్రహ్మోత్సవాల సందర్భంగా కాణిపాకం ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆలయంను రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించడంతో పాటు వివిధ రకాల విదేశీ, స్వదేశీ జాతీ పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ప్రధాన ఆలయం, అన్వేటి మండపం, సుపథమండపం, బంగారు ధ్వజస్థంభంలను పుష్పాలు, అరటి చెట్లు మామిడి తోరణాలతో అలంకరించారు.

ఆర్జిత సేవలు రద్దు:

బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ప్రధాన ఆలయంలో జరిగే షడ్కాల పూజలను,ఆర్జితసేవలను పూర్తిగా రద్దు చేస్తినట్లు ఆలయ ఈఓ పెంచల కిషోర్ తెలిపారు. ఆలయంలో ఉభయదారులు అభిషేకాలు మినహా మిగిలిన ఆర్జిత సేవలను 21 రోజుల పాటు పూర్తిగా రద్దు చేసినట్లు ఆయన తెలిపారు.

సమన్వయంతో బ్రహ్మోత్సవాలు విజయవంతం

-బ్రహ్మోత్సవాలకు పటిష్ట బందోబస్తు -ప్రతి భక్తునికి సంతృప్తికర దర్శనం -జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేలు

కాణిపాకం, ఆగస్టు 26 ప్రభాతవార్త: కాణిపాకం వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించడానికి జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ అన్నారు. కాణిపాకం దేవస్థానంలో ఈనెల 27 నుండి జరుగనున్న స్వామి వారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ మణికంఠచందోలు, అదనపు కలెక్టర్ నరేంద్రపాడల్, ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్‌లతో కలసి వివిధ ప్రభుత్వశాఖల అధికారులతో మంగళవారం స్థానిక ఈఓ కార్యాలయం సమావేశ మందిరంలో సమన్వయ కమిటి సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ కాణిపాకం ఆలయంలో ఈనెల 27 నుండి సెప్టెంబర్ 16 వరకు 21 రోజుల పాటు ప్రతిష్టాత్మకంగా జరిగే స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా వివిధ ప్రాంతాలనుండి తరలి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా రెవెన్యూ, పోలీస్, ఆర్‌అండ్‌బి, విద్యుత్, ఆరోగ్యశాఖ, పంచాయతీ రాజ్, ఆర్‌అండ్‌బి, ఆర్టీసీ, అగ్నిమాపకశాఖ తదితర శాఖలు సమన్వయ ంతో పనిచేసి బ్రహ్మోత్సవాను విజయవంతం విజయవంతం చేయాలని తెలిపారు. బ్రహ్మోత్సవాలకు సంభందించి గత సమావేశంలో నిర్దేశించన మేరకు ఆయా శాఖలు చేపట్టిన పనుల గురించి కలెక్టర్ సమీక్షించారు. జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక డీఎస్పీ ఆధ్వర్యంలో ఆలయం లోపుల, పరిసరాలల్లో పోలీసు సిబ్బంది, హోంగార్డులతో పటిష్ట భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు, జిల్లా ఫైర్ ఆఫీసర్ పెద్దిరెడ్డి, ఈఈ వెంకట నారాయణ, ఆలయ ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్,డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ సుధారాణి, అదనపు డీఎంఅండ్‌హెచ్‌ఓ వెంకట ప్రసాద్, ఏఎస్పీ రాజశేఖర్‌బాబు,డీఎస్పీ సాయినాథ్, చిత్తూరు రూరల్ సీఐ శ్రీధర్‌నాయుడు,ఏఈఓలు రవీంద్రబాబు, ప్రసాద్, ధనపాల్, ధనుంజయ, ఎస్వీ కృష్ణారెడ్డిలతో పాటు వివిధ వివిధ ప్రభుత్వశాఖల అధికారులు పాల్గొన్నారు.

ఏర్పాట్లును పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీలు

పక్కాగా డిఎస్సీకి ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికేట్ల పరిశీలన

- రేపు అపోలో యూనివర్సిటీ, ఎస్వీసెట్ ఇంజనీరింగ్ కళాశాలల్లో వెరిఫికేషన్- జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మీ

చిత్తూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త: డిఎస్సీ-2025 ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికేట్ల పరిశీలన కార్యక్రమంను పక్కాగా చేపట్టి పూర్తి చేయడానికి అన్ని ఏర్పాట్లు తీసుకున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మీ పేర్కొన్నారు. డిఎస్సీకి ఎంపికైన అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికేట్ల పరిశీలన కార్యక్రమం గురువారం జిల్లా కేంద్రం చిత్తూరులోని మురకంబట్టు అపోలో యూనివర్సిటీ, ముత్తిరేవుల వద్ద వున్న ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల(ఎస్వీసెట్)లో నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ సర్టిఫికేట్ల పరిశీలన కోసం మొత్తం 110 మంది అధికారులతో 30 బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో 15 టీములు అపోలో యూనివర్సిటీ, మరో 15 టీములు శ్రీ వెంకటేశ్వరా ఇంజనీరింగ్ కళాశాలలో అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించనున్నారన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా వారి లాగిన్ నందు హెచ్‌టిటిపి ఎస్://ఎపిడిఎస్‌సి. ఎపిసిఎఫ్‌ఎస్‌ఎస్. ఐఎన్ వెబ్‌సైట్ ద్వారా వెరిఫికేషన్ కాల్‌లెటర్‌ను డౌన్‌లోడ్ చేసుకుని పరిశీలనకు హాజరు కావాలన్నారు. అభ్యర్థులు సర్టిఫికేట్ల పరిశీలనకు హాజరుకాకముందే తప్పనిసరిగా సర్టిఫికేట్లను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసుకుని పరిశీలన సమయంలో సంబంధిత పత్రాలన్ని ఒక ఫోల్డర్ నందు భద్రపరచాలన్నారు. ఇలా భద్రపరచిన ఫోల్డర్‌పైన హాల్‌టికెట్ నెంబరు, పేరు రాసి సమర్పించాలన్నారు. అలాగే అభ్యర్థుల వయస్సు, అర్హతలకు సంబంధించిన కుల ధృవీకరణ పత్రాలు తదితరాలు అన్ని రకములు సర్టిఫికేట్లుతో పాటు అవసరమైన ఒరిజినల్ సర్టిఫికేట్లను తప్పనిసరిగా తమ వెంట తీసుకురావాలని డిఇఓ వరలక్ష్మీ స్పష్టం చేశారు. ఎవరైనా నకిలీ, తప్పుడు ధృవపత్రాలు సమర్పించి పరిశీలనలో పట్టుబడితే అలాంటి అభ్యర్థులపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మీ హెచ్చరించారు.

ఏడుకొండలను అన్యాక్రాంతం కానివ్వం

భక్తులకు మెరుగైన సేవలందించేందుకు మేము కృషి చేస్తున్నాం-టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు

తిరుపతి,ఆగస్టు 26ప్రభాతవార్త:తిరుమల పవిత్రతను కాపాడుతూ ఏడుకొండలను ఆనుకుని ఉన్న భూములను అన్యాక్రాంతం కానివ్వబోమని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు స్పష్టం చేశారు. అలిపిరి జూపార్కులోని ఆ భూమిని భక్తుల సౌకర్యాల కోసం వినియోగించుకోనున్నట్లు తెలిపారు. తిరుపతిలోని పద్మావతి విశ్రాంతి భవనంలో మంగళవారం సాయంత్రం టిటిడి బోర్డుసభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, సి.దివాకర్‌రెడ్డి, పనబాకలక్ష్మి,జెఈఓ వీరబ్రహ్మంతో కలసి ఛైర్మన్ బిఆర్‌నాయుడు మీడియా సమావేశంలో పలు అంశాలను వివరించారు. టిటిడిపై విషప్రచారం చేస్తున్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. 2008లో పిపిపిద్వారా 30.32 ఎకరాలను భూమిని దేవలోక్‌కు ఇవ్వాలని ఎంఓయు చేసుకున్నారు. 2011న అంతర్జాతీయ బిడ్డింగ్ విధానంలో ఎల్‌ఓఐద్వారా కేటాయించారన్నారు. 2014న ఆ భూమిని దేవలోక్‌కు పర్యాటకశాఖకు కేటాయించారు. 2021 ఏడాదిలో కేంద్రప్రభుత్వం పర్యావరణ అనుమతిలివ్వగా, గత ప్రభుత్వం 20 ఎకరాల భూమిని ముంతాజ్ హోటల్‌కు ,మరో 5ఎకరాలు మేడా ప్రాజెక్టుకు కేటాయించిందన్నారు. ముంతాజ్‌హోటల్‌కు భూములు ఇవ్వడంపై అప్పట్లో హిందూ సంఘాలు ఆందోళన చేశాయన్నారు. అయితే 2024లో ఆ భూములు 50 ఎకరాలను వెనక్కుతీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. దీంతో ఉత్తరంవైపు భూములను తీసుకుని దక్షిణంవైపు భూములను పర్యాటకశాఖకు కేటాయించడం జరిగిందని, పాలకయండలిలో అనుమతించామన్నారు. పర్యాటకశాఖ భూములను ముంతాజ్ హోటల్‌కు కేటాయించింది వైసిపి పాలనలోనేని ఆయన స్పష్టం చేశారు. టిటిడి బోర్డు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తోందని, తిరుమల పవిత్రతను కాపాడుటంలో ప్రాధాన్యత నిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం తిరుమల పవిత్రతను కాపాడాలని స్పష్టమైన ఆదేశాలిచ్చిందని, టిటిడి పాలకమండలి భక్తులకు విశేషసేవలందించేదిశగా పనిచేస్తోందని అన్నారు.

చిత్తూరు జిల్లాలో ఉచిత బస్సులకు మహిళలు రైట్...రైట్

- 11 రోజుల్లోనే 8.95లక్షల మంది ప్రయాణం.. 2.66కోట్ల ఆదా- ఫ్రీ బస్సుల్లో పలమనేరు టాప్.. అంతరాష్ట్ర సర్వీసులపై త్వరలో క్లారిటీ

కుప్పం, ఆగస్టు 26 ప్రభాతవార్త: సిఎం చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాల్లో ఒకటైన స్త్రీ శక్తి పథకంలో ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం చిత్తూరు జిల్లాలో సూపర్ హిట్ అయింది. ఆగస్టు 15న ఈ పథకం ప్రారంభం కాగా కేవలం 11 రోజుల్లోనే చిత్తూరు జిల్లాలో ఏకంగా 8.95లక్షల మంది మహిళలు, విద్యార్థినులు ఉచిత బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకుని రికార్డు సృష్టించారు. దీంతో మహిళలకు ఏకంగా 2కోట్ల 66లక్షల 76వేల రూపాయలు ఆదా అయ్యాయి. ప్రభుత్వం పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్‌బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తోంది. ఆధార్ కార్డు లేదా ఇతర ఏదేని గుర్తింపు కార్డు ఉంటే మహిళలు బస్సులో ఉచితంగా ప్రయాణించవచ్చు. వీరికి కండక్టర్ జీరో ఫేర్ టికెట్ ఇస్తున్నారు. అయితే అదే టికెట్‌లో వారు ప్రయాణిస్తున్న గమ్యస్థానం అందుకు అయ్యే టికెట్ మొత్తాన్ని పేర్కొంటున్నారు.

ఫ్రీ బస్సుల్లో పలమనేరు టాప్ :

మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం అందిస్తున్న ఆర్టీసీ డిపోల్లో పలమనేరు డిపో జిల్లాలో మొదటి స్థానంలో ఉంది. ఈ డిపో పరిధిలో పల్లెవెలుగు సర్వీసులు అధికంగా ఉ ండడంతో మహిళలు అధిక సంఖ్యలో బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. సోమారం నాటికి పలమనేరు డిపో పరిధిలో 1.20లక్షల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారు. తర్వాత స్థానంలో పుంగనూరు డిపో పరిధిలో 1.19లక్షల మంది, చిత్తూరు 2 డిపో పరిధిలో 1.18లక్షల మంది మహిళలు ప్రయాణం చేశారు. ఇక కుప్పం డిపో పరిధిలో 93వేల మంది మహిళలు ఉచిత బస్సుల్లో ప్రయాణించారు.

అంతరాష్ట్ర సర్వీసులపై త్వరలో క్లారిటీ :

రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించిన నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న నిబంధనలు అంతరా ష్ట్ర సర్వీసుల్లో ప్రయాణించే మహిళలకు వర్తించడం లేదు. ఈ నేపథ్యంలో త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం అ ంతరాష్ట్ర సర్వీసులుగా తిరిగే ఆర్టీసీ బస్సుల్లో సైతం మహిళలు ప్రయాణించేలా చర్యలు తీసుకుంటుందనే సమాచారం వస్తోంది. జిల్లాలోని కుప్పం, నగరి లాంటి సరిహద్దు ప్రాంతాల్లో అ ంతరాష్ట్ర సర్వీసుల్లో కూడా మహిళలకు సరిహద్దుల దాకా ఉచిత ప్రయాణం కల్పిస్తే బాగుంటుందని మహిళలు అభిప్రాయపడుతున్నారు.

సిఎం పర్యటన ఏర్పాట్లు చకచకా

- సిద్ధమవుతున్న పైలాన్..బహిరంగసభ ప్రాంతం

బహిరంగసభ ప్రాంతం సిద్ధం చేస్తున్న దృశ్యం

కుప్పం, ఆగస్టు 26 ప్రభాతవార్త : సిఎం చంద్రబాబు నాయుడు ఈనెల 30న కుప్పంలో పర్యటి ంచనున్న విష యం విదితమే. ఈ నేపథ్యంలో సిఎం పర్యటనకు సంబంధించి ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. పరమస ముద్రం వద్ద సిఎం చంద్రబాబు నాయుడు కృష్ణాజలాలకు జలహారతి ఇస్తారు. అన ంతరం అక్కడే పైలాన్ ఆవిష్కరించిన అనంతరం బహిరంగ సభలో పాల్గొంటారు. దీంతో వాటి పనులు వేగవంతం చేస్తున్నారు. జెసిబి యంత్రాలతో బహిరంగసభ ప్రాంతాన్ని సిద్ధం చేస్తున్నారు. పైలాన్ నిర్మాణాన్ని వేగంగా చేపడుతున్నారు.

పారదర్శకంగా సరుకులు పంపిణీ

ఏటిఎం తరహా స్మార్ట్ రేషన్ కార్డులు-జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్

చంద్రగిరి, ఆగస్టు 26 ప్రభాతవార్త: ప్రభుత్వం చౌకదుకాణాల ద్వారా నిరు పేదలకు అందిస్తున్న నిత్యవసర సరు కులను పారదర్శకంగా అందుకు నేందుకు ఏటిఎం తరహా స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తెలి పారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రభుత్వం తయారు చేయించిన స్మార్ట్ రేషన్ కార్డులను మంగళవారం తొండ వాడ పంచాయతీ, లింగాలకుంట ఎస్టీకాలనీలో కలెక్టర్ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కాలనీలో ఇంటింటికీ వెళ్ళి కార్డులు అందజేశారు. ఈ క్రమంలో భూదేవమ్మ, నారాయణమ్మ, గంగాదేవిలను పలకరిస్తూ రేషన్ సరుకులు, పించన్లు సక్రమంగా అందిస్తున్నారా అంటూ ఆరా తీశారు. క్యూఆర్ కోడ్ ఆధారంగా రేషన్ కార్డులను రూపొందించినట్లు తెలిపారు. ఇందులో లబ్దిదారుల కుటుంబ సభ్యుల వివరాలను పొందుపరచినట్లు వివరించారు. రేషన్ సరుకులను పారదర్శకంగా పంపిణీ చేయడంలో స్మార్ట్ కార్డు మరింతగా దోహదపడగలదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ రామ్మోహన్, తహశీల్దార్ శివరామసుబ్బయ్య, విఆర్ఓ రుకేష్, టిడిపి గ్రామకమిటీ అధ్యక్షుడు ఉమాపతి రెడ్డి, టిడిపి నాయకులు పులికంటి మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ ద్వారా రైతులకు ఎరువులను విక్రయించాలి!

ఎరువుల దుకాణాలపై విస్తృత దాడులు

తొట్టంబేడు,ఆగస్టు 26 ప్రభాతవార్త: రాబోవు రోజుల్లో రైతులకు అవసరమైన ఎరువును కోరినన్ని అందించాలని అలాగే సాధ్యమైనంత వరకు విక్రయాలను ఆన్‌లైన్ విధానం ద్వారా నిర్వహించాలని జిల్లా వ్యవసాయాధికారి ప్రసాద్‌రావు తెలిపారు. మంగళవారం శ్రీకాళహస్తి,చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో ఎరువు దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసారు.జిల్లా వ్యవసాయాధికారి ప్రసాద్‌రావు టూటౌన్ సిఐ నాగార్జున్‌రెడ్డి డిఏఓ ఆఫీస్ ఎడిఏ ధనంజయరెడ్డి, శ్రీకాళహస్తి ఎడిఏ ఈ రమేష్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారి జిఆర్ మమతారెడ్డిలు కలసి ఎరువుల దుకాణాల్లో తనిఖీ చేసారు. రైతుల్లో యూరియా అందుబాటులో లేదనే అసంతృప్తి చోటు చేసుకుంది. ప్రభుత్వం ఓ వైపు యూరియాపై రైతులు అసంతృప్తి వద్దని సూచిస్తున్న నేపథ్యంలో అధికారులు ఆకస్మిక తనిఖీలు జరిపి, రికార్డులను తనిఖీ చేసారు.రైతులు కోరే ఎరువులను వారు సాగు చేసిన పంట విస్తీర్ణాన్ని ఆధారంగా చేసుకొని రైతుల ఆధార్ ను ఉపయోగించి ఆన్‌లైన్ పద్ధతి ద్వారా విక్రయించాలని ఎరువుల దుకాణ దారులకు సూచించారు. ఎరువుల చట్టాని ఉల్లంఘించిన వారిపైచర్యలు తీసుకుంటామని సునిశితంగా హెచ్చరించారు.

జూలో "ఇందు"మృతి



తిరుపతి,ఆగస్టు 26ప్రభాతవార్త: తిరుపతి ఎస్వీజూలో మంగళవారం ఉదయం 23ఏళ్ళ సింహం ఇందు మృతి చెందింది. అనారోగ్యంతో అవి ప్రాణాలు విడిచినట్లు జూ అధికారులు తెలిపారు. 2002లో థానే సర్కస్ నుండి రక్షింపబడిన అప్పట్లో 8నెలల సింహం అది. తిరుపతి జూకు తరలించగా సందర్శకులకు వినోదం కలిగించిందన్నారు. ఇప్పుడు వృద్ధాప్యం, అనారోగ్యం కారణంగా చికిత్స పొందుతూ మృతి చెందింది. ఇందు ప్రశాంతమైన ఆశ్రయం పొంది ఎస్వీజూలో వన్యప్రాణుల పట్ల కరుణచూపి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఇందు మరణంతో జూ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు.

దర్శించండి తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానము, కాణిపాకం
ఆహ్వాన పత్రిక

బ్రహ్మోత్సవములు 27-08-2025 నుండి 16-09-2025 వరకు
కాణిపాకం, ఐరాల మండలం, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్
Email: kanipakam_eo@yahoo.com www.srikanipakadevasthanam.org
Enquiry: 08573 - 281540, 281747 Accomodation: 281640, 281222 Annadanam: 281112

27-08-2025 బుధవారం : వినాయకచవితి
05-09-2025 ధ్వజావరోహణం, వడాయత్తు ఉత్సవము, ఏకాంతసేవ
28-08-2025 గురువారం ధ్వజారోహణం
11-09-2025 గురువారం కల్పవృక్షవాహనం
03-09-2025 బుధవారం రథోత్సవము
13-09-2025 శనివారం పుష్పపల్లకి సేవ
16-09-2025 మంగళవారం తెప్పోత్సవం

భక్తులెల్లరూ బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని మనవి.
అందరూ ఆహ్వానితులే!

శ్రీసిద్ధి వినాయక గోసంరక్షణ పథకము
సకల దేవతామూర్తులు కొలువైయున్న గోమాతను పూజించి పునీతులు కండి. దేవస్థానం నిర్వహిస్తున్న "గోశాలకు"విరివిగా విరాళములు అందించి శ్రీస్వామివారి దీవెనలతో పాటు గోమాత ఆశీస్సులు కూడా పొందగలరు. మీ విరాళములు" ఆన్‌లైన్/ డిడి/నగదు/చెక్కు/ ద్వారా ఈఓ కాణిపాకం దేవస్థానం వారి పేరున చెల్లించవచ్చు.
అకౌంట్ నెం: 39570342291 2, ఐఎఫ్‌ఎస్‌సి కోడ్: ఎస్‌బిఐఎన్0010105, స్టేట్ బ్యాంకు ఇండియా,కాణిపాకం.

శాశ్వతపూజలు (10 సంవత్సరముల కాలపరిమితి)
1,కళ్యాణోత్సవం -రూ.15,116/- 2.ఊంజల్‌సేవ -రూ.7,500/-
3.అభిషేకం -రూ.7,500/- 4.గణపతిహోమం -రూ.10,000/-
5.నిత్యార్చన -రూ.2,500/- 6.ఉచిత ప్రసాదం-రూ.1,116/- ఆపైన, పై పూజలకు నిర్ణయించిన రుసుములు నేరుగా, ఆన్‌లైన్ ద్వారా కార్యనిర్వహణాధికారి, స్వయంభు వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం, కాణిపాకం వారి పేరు మీద రశీదు పొందగలరు.
అకౌంట్ నెం.13610011000001, ఐఎఫ్‌ఎస్‌సి కోడ్: యుబిఐఎన్‌ఓ 813613, యూనియన్ బ్యాంకు కాణిపాకం.

శాశ్వత నిత్యాన్నదాన పథకము
ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం నందు ప్రతి రోజూ వేలాది మంది భక్తులకు నిత్యాన్నదానం దిగ్విజయంగా నిర్వహించబడుతున్నది. ఈపవిత్ర కార్యంలో భాగస్వాములు కండి. విరివిగా "విరాళములు" అందించి శ్రీస్వామివారి కృపకు పాత్రులు కండి. మీ విరాళములకు ఆదాయపు పన్ను "సెక్షన్ 80జి" కింద పన్ను మినహాయింపు కలదు.దాత కోరిన రోజున ఆరి కుటుంబ సభ్యుల పేరిట అన్నదానం నిర్వహించబడును. మీ విరాళములు" ఆన్‌లైన్/ డిడి/నగదు/చెక్కు/ ద్వారా ఈఓ కాణిపాకం దేవస్థానం వారి పేరున చెల్లించవచ్చు.
అకౌంట్ నెం.13610011000002, ఐఎఫ్‌ఎస్‌సి కోడ్: యుబిఐఎన్‌ఓ 813613, యూనియన్ బ్యాంకు కాణిపాకం.

స్వామివారి సేవలో
శ్రీకె.పెంచల కిషోర్, బిటెక్, ఎంబిఎ.,
కార్యనిర్వహణాధికారి మరియు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్
తమ రాకకై ఎదురు చూసువారు : కాణిపాకం ఆలయ ఉభయదారులు, పరిసర గ్రామస్థులు, దేవస్థానం సిబ్బంది.

నేత్రదాన పక్షోత్సవాల బ్యానర్ ఆవిష్కరించిన డిఎంహెచ్ఓ

చిత్తూరుహెల్త్, ఆగస్టు 26 ప్రభాతవార్త:

జాతీయ ఆంధత్వ నివారణ, దృష్టిలోప నివారణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధారాణి నేత్రదానం పక్షోత్సవాల బ్యానర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేత్రదానంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈ నెల 25వ తేదీ నుండి సెప్టెంబర్ 8వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 'నేత్రదానం చేయండి-ఇద్దరు ఆంధులకు చూపునివ్వండి' అనే నినాదంలో ముందుకు వెళ్ళడం జరుగుతుందన్నారు. మీ మరణానంతరం మీ కళ్ళు నశించిపోకూడదు నీ కళ్ళను ఆంధులకు చూపు నిమిత్తం ముందస్తుగా మరణానంతరం దానం చేయాలన్నారు. మృతి చెందిన అనంతరం 6 నుండి 8 గంటల వరకు వారి నేత్రాలను తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆంధత్వ నివారణఅధికారి డాక్టర్ అర్పిత, డిఎంఒ వేణుగోపాల్, పారామెడికల్, అప్తామిక్ అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర సిపిఐ కౌన్సిల్ సభ్యులుగా నాగరాజు, శివారెడ్డిలు

చిత్తూరుహెల్త్, ఆగస్టు 26 ప్రభాతవార్త:

రాష్ట్ర సిపిఐ కౌన్సిల్ సభ్యులుగా ఎస్.నాగరాజు, కె.శివారెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నెల 23 నుండి రెండు రోజుల పాటు ఒంగోలు జిల్లాలో సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలు జరిగాయి. ఈ మహాసభలకు జాతీయ సిపిఐ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ, రాష్ట్ర సిపిఐ కార్యదర్శి కె.రామకృష్ణలు హాజరయ్యారు. ఈ మహాసభల్లో చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు, జిల్లా సహాయక కార్యదర్శి కె.శివారెడ్డిలను మహాసభ రాష్ట్ర సిపిఐ కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఈ సందర్భంగా రాష్ట్ర సిపిఐ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన ఎస్.నాగరాజు, కె.శివారెడ్డిలు మాట్లాడుతూ చిత్తూరు జిల్లా సమగ్రాభివృద్ధి కోసం సర్వశక్తులు ఒడ్డుతామని, అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై, ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలపై అగ్రభాగం నిలిచి పార్టీని మరింత ముందుకు తీసుకెళ్ళడానికి తాము చిత్తశుద్ధితో కృషి చేస్తామన్నారు.

వైఎస్ జగన్‌ను కలిసిన ఎంసి విజయానందరెడ్డి

చిత్తూరుహెల్త్, ఆగస్టు 26 ప్రభాతవార్త:

వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మంగళవారం చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జీ ఎంసి విజయానందరెడ్డి కలిశారు. చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ వైకాపా నాయకులతో కలిసి తాడేపల్లిలోని వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇంటికి వెళ్ళిన చిత్తూరు వైకాపా ఇన్‌ఛార్జీ ఎంసి విజయానందరెడ్డి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎంసి విజయానందరెడ్డి చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గంలో వైకాపా పరిస్థితిని పార్టీ అధినేత వైఎస్ జగన్‌కు వివరించారు. పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్ళడానికి విస్తృతంగా కృషి చేయాలని వైఎస్ జగన్ ఎంసి విజయానందరెడ్డిని ఆదేశించారు.

వైకాపా దగా డిఎస్సీ కూటమి ప్రభుత్వం మెగా డిఎస్సీ

– ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు

చిత్తూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త: రాష్ట్రంలో గతంలో అధికారంలో వున్న వైకాపా ప్రభుత్వం నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థులను దగా చేస్తే ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థుల కోసం కూటమి ప్రభుత్వం మెగా డిఎస్సీ నిర్వహించి ఎంపికైన వారికి ఉపాధ్యాయ పోస్టుల్లో నియామకం చేస్తున్నట్లు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు అన్నారు. చిత్తూరులో మంగళవారం ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నాయుడు విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలప్పుడు తమ పార్టీ అధినేత, ప్రస్తుత సిఎం నారా చంద్రబాబునాయుడు నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థులకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే కూటమి ప్రభుత్వం మెగా డిఎస్సీని విజయవంతంగా నిర్వహించి పూర్తి చేసిందన్నారు.

గ్రీన్‌వ్యాలీ పాఠశాలలో చోరీ

రామకుప్పం, ఆగస్టు 26 ప్రభాతవార్త

మండలంలోని రాజుపేట వద్దగల గ్రీన్‌వ్యాలీ పాఠశా లలో చోరీ జరిగినట్లు ఇన్‌చార్జ్ కరస్పా ండెంట్ శ్రీనివా సులురెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం పాఠశాల సమయం ముగియగానే యధావిధిగా తాళాలు వేసి వచ్చేశామన్నారు. మంగళవారం ఉద ్యం పాఠశాలకు టీచర్ వెళ్లి చూడగా గుర్తు తెలియని దుండగులు పాఠశాలలోని కిటికీ కమ్మీని కోసేసి స్కూల్‌లో ప్రవేశించి సిసి కెమెరాలకు సంబంధించిన డివిఆర్, హార్డ్‌డిస్క్, హెచ్‌పిల్యాప్‌టాప్, విద్యార్థులషూలు, వెంకటేశ్వరస్వామిపంచలోహ విగ్రహం తదితరాలు చోరీ చేశారన్నారు.

వినాయక ప్రతిమ ప్రతిష్టకు సర్వం సిద్ధం.

పాలసముద్రం: :ఆగస్టు 26 ప్రభాతవార్త

రేపు వినాయక చవితి కావడంతో పాలసముద్రం మండలంలోని ప్రతి గ్రామంలో వాడవాడల వినాయక ప్రతిమ ప్రతిష్టకు పందిళ్లు వేసుకుని అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు. రేపు ఉదయం వాడవాడలా అంగరంగ వైభవంగా వినాయక ప్రతిమ ప్రతిష్ట చేస్తారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై చిన్న రెడ్డప్ప మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు వినాయక ప్రతిమ ప్రతిష్ట ముందు డి.జె లకు అనుమతి లేదని తెలిపారుఎవరైనా చట్టాన్ని ఉల్లంఘించి డీ జే లు పెడితే అట్టి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మట్టి వినాయకులను పూజిద్దాం: ప్రకృతిని కాపాడుదాం

శ్రీకాళహస్తి రూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త

మట్టివినాయకులను పూజించి ప్రకృతిని కాపాడి మనవంతు ధర్మాన్ని నిర్వర్తిద్దామని యువసమాజ్ నిర్మాణ్ చారిటబుల్ ట్రస్టు పేర్కొనింది. మంగళవారం మట్టి వినాయకుల విగ్రహాలను అందించారు. చారిటబుల్ ట్రస్టు ప్రతినిధులైన ఎఫౌండర్ డాక్టర్ గానుగపెంట రమేష్, సంస్థ రాష్ట్ర అధ్యక్షులు తాళిక్కాల్ వెంకటేశ్వర్లు అధ్వరంలో వెయ్యి మట్టి వినాయకుల విగ్రహాలను అందించారు. ఆరేళ్ళుగా పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకుని విగ్రహాలను అందిస్తున్నారు. ప్లాస్టర్ ఆఫ్ ఫారిస్‌తో పర్యావరణానికి విఘాతం ఏర్పడుతుందని ప్రజలంతా మట్టి విగ్రహాలనే పూజించానే అవగాహన కల్పిస్తూ పంపిణీ చేసారు. మట్టి గణపయ్యే పర్యావరణ హితం అని సంస్థ ప్రతినిధులు తెలుపుతూ ప్రజలందరికి ముందుగా శుభాకాంక్షలు తెలుపుతూ విగ్రహాలను అందించారు.

పండగ వేళ మురుగునీటి కాలువ మురాయింపు

శ్రీకాళహస్తి, ఆగస్టు 26 ప్రభాతవార్త శ్రీకాళహస్తి పట్టణంలో పురాతన కాలం నాటి మురుగునీటి కాలువలు పండగల సందర్భంగా మొరాయిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తేరువీధి చివరిలో దేవస్థానం సమాచార శాఖ కూడలి వద్ద మురుగునీటి కాలువ నిండి రోడ్డుపైకి నీరు వచ్చింది. దాంతో ప్రజలుమున్సిపల్‌కార్యాలయానికి సమాచారం అందించటంతో స్పందించిన శానిటరీ ఇన్స్పెక్టర్ బాలవారి సిబ్బందిని రంగంలో దించారు. వెంటనే కాలువను పరిశుభ్రం చేసారు. కాలువలో వ్యర్థాలు ఇరుక్కో వటంతో మురుగునీరుముందుకు సాగలేదు. దాంతో తూర్పు, పడమర వైపు కాలువలు శుభ్రం చేసారు.

వినాయక నిమజ్జన చెరువులను పరిశీలించిన అర్బన్ పోలీసులు....

రేణిగుంట ఆగస్టు 26 ప్రభాతవార్త జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు రేణిగుంట డిఎస్పి శ్రీనివాసరావు సూచనలతో రేణిగుంట అర్బన్ సీఐ జయచంద్ర, స్థానిక టిడిపి నేతలు, రేణిగుంట ఎంపీడీవో ప్రభురావులతో కలిసి మంగళవారం పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక నిమజ్జన చెరువులను పరిశీలించారు. రేణిగుంట మండలంలోని వెంకటాపురం, కరకంబాడి పెద్ద చెరువులను వినాయక విగ్రహాల నిమజ్జనానికి అనువుగా రూపొందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. చెరువులకు వెళ్లే మార్గంలో పేరుకుపోయిన చెత్తను తొలగించి మార్గాలను విగ్రహాల నిమజ్జనానికి అనుకూలంగా మార్చాలని పంచాయతీ అధికారులను కోరారు. కార్యక్రమంలో టిడిపి కరకంబాడి క్లస్టర్ ఇంచార్జ్ బుజ్జి నాయుడు, కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు...

మట్టి విగ్రహాలను పూజిద్దాం...

రేణిగుంట ఆగస్టు 26 ప్రభాతవార్త

మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడాలని ఎమ్మెల్సీ, రష్ ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం పిలుపునిచ్చారు. రేణిగుంట పంచాయతీ భగత్ సింగ్ కాలనీలో మంగళవారం వినాయక చవితిని పురస్కరించుకొని డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం వినాయక స్వామి మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయనాలతో కూడిన విగ్రహాల నిమజ్జనం వలన నీళ్లు కలుషితమై తద్వారా పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు మట్టి ప్రతిమలను ప్రతిష్టించి పూజించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైకాపా పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, సర్పంచి నాగేశం, కాలనీవాసులు సదాశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ ప్రవేశాలకు గడువు పొడిగింపు.

తిరుపతి విద్య ఆగస్టు 26 ప్రభాత వార్త :

డిగ్రీ ప్రవేశాలపై అయోమయం సృష్టించిన ఉన్నత విద్యామం డలి మరో మారు దరఖాస్తులకు వచ్చేనెల ఒకటోతేదీ వరకు గడువు పొడిగిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలోని 122 ప్రభుత్వ,ప్రైవేటు కళాశాలలో ఇప్పటి వరకు 50శాతం సైతం దరఖాస్తులు రాకపోవడంతో మరో మారు దరఖాస్తులు తేదీని పొడిగించింది. తిరుపతిలోని టీటీడీ కళాశాలల్లో మాత్రమే 80శాతంకు పైగా ధరఖాస్తులు రాగా జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 20శాతం సైతం దరఖాస్తులు అందలేదని ప్రిన్సిపాల్స్ వాపోతున్నారు. దీంతో మరో మారు దరఖాస్తుల గడువు పెంచాలని కళాశాల యాజమాన్యాలు సూచించడంతో ఉన్నత విద్యామండలి తలొగ్గి గడువును పెంచింది.

భక్తిశ్రద్ధలతో గౌరీదేవి నోములు

చౌడేపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త

మండల కేంద్రమైన చౌడేపల్లిలో గౌరీదేవి నోములను మహిళలు భక్తి శ్రద్ధలతో జరిపారు. పట్టణంలోని ఇస్సా నాగలక్ష్మీ ఇంట వేద పండితుడు ఆలూరి సత్యనారాయణశర్మ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహిళలు నోచుకున్నారు. ఉదయం నుంచి పార్వతీదేవీకి పలు రకాల పూజలు నిర్వహించారు. సాయంత్రం మహిళలం దరికీ నాగలక్ష్మీ ముత్తయిదువు వాయనాలందించారు.

4న ఎంవిఐ ఆధ్వర్యంలో వాహనాల వేలం

పలమనేరు టౌన్, ఆగస్టు 26, ప్రభాతవార్త:

పలమనేరు మోటారువాహనాల తనిఖీ అధికారి ఆధ్వర్యంలో పట్టుబడిన వాహనాలకు సెప్టెంబర్ 4న స్థానిక ఎంవిఐ కార్యాలయంలో వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఎంవిఐ మధుసూదన్ తెలిపారు. అధికారుల తనిఖీల్లో చట్ట విరుద్ధంగా తిరుగుతున్న వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ వద్ద, ఆర్టీసీ బస్టాండులో ఉంచామన్నారు. వాహనాల యజమానులు సకాలంలో జరిమానాలు చెల్లించక పోవడంతో ప్రభుత్వ నిబంధనల మేరకు వేలం పాటలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆసక్తి గల వారు కార్యాలయం పనివేళల్లో వచ్చి వాహనాలు చూసుకోవచ్చని సూచించారు. వేలంపాటల్లో పాల్గొన దలచిన వారు ఆధార్‌కార్డుతో పాటు రూ.5 వేలు డిపాజిట్ చెల్లించాలన్నారు. ఇతర వివరాలకు పలమనేరు, పుంగనూరు మోటారు వాహనాల తనిఖీ అధికారుల కార్యాలయాల్లోనూ, చిత్తూరు ఉప రవాణాశాఖ కమీషనర్ కార్యాలయంలోనూ సంప్రతించాలని కోరారు.

ఎరువుల దుకాణాలు ఆకస్మిక తనిఖీ

పలమనేరు, ఆగస్టు 26, ప్రభాతవార్త:

పలమనేరులో ఎరువుల దుకాణాలను మంగళవారం జిల్లా వ్యవసాయాధికారి మురళీక్రిష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా గ్రోమోర్ సెంటర్లో నిల్వ వున్న ఎరువులను, వాటికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. డిబిటి విధానం అమలు చేయాలని ఎంఆర్‌పి ధరలకే ఎరువులు రైతులకు విక్రయించాలని డీలర్లను ఆదేశించారు. పుంగనూరుఎడిఎశివకుమార్, ఎఒ సంధ్య, ఎఇఒ కుమార్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సిఎం పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

– ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్

కుప్పం, ఆగస్టు 26 ప్రభాతవార్త

సిఎం చంద్రబాబునాయుడు కుప్పం పర్యటనకు సంబంధించి విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నట్లు ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన స్థానిక నేతలతో కలసి పరమసము ద్రం చెరువు వద్ద సిఎం పర్యటనప్రాంతాలు, ఏర్పాట్లు పరిశీలించారు. ఈనెల 30వతేది సిఎం చంద్రబాబునాయుడు దంపతులు పరమసముద్రం చెరువు వద్ద కృష్ణాజలాలకు జలహారతులు పడతారన్నారు. అనంతరం జరిగే బహిరంగసభలో సిఎం చంద్రబాబునాయుడు ప్రసంగిస్తారన్నారు. సిఎం పర్యటన ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆయన అధికారులు, నేతలను ఆదేశించారు. కార్య క్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు, డిఎస్పీపార్థసారథి, సిఐ శంకరయ్య, టిడిపి మున్సిపల్ అధ్యక్షుడు రాజ్‌కు మార్, టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారా ం, రెస్కో ఛైర్మన్ ప్రతాప్‌కుమార్, కౌన్సిలర్ జిమ్‌దాము, రాష్ట్ర నేత కాణిపాకం వెంకటేష్, రెస్కో డైరెక్టర్ ఆర్కుగం, రమేష్, జనసేన నరేష్ తదితరులు పాల్గొన్నారు.

హతీరాంబావాజీ మఠం కూల్చడం ఎందుకు

– గిరిజన హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్ నాయక్

కుప్పం, ఆగస్టు 26 ప్రభాతవార్త

తిరుపతి నగర పరిసరాల్లో వందల ఎకరాల్లో ఉన్న హతీరాంబావాజీ మఠం భూములు, భవనాలను ప్రభుత్వం ఎందుకు కూలా ్చలని ప్రయత్నిస్తోందని గిరిజన హక్కుల సాధనసమితి రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్ నాయక్ ప్రకటనలో పేర్కొన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ అంటే అత్యంత పురాతన చారిత్రక కట్టడాలు, భవనాలను కూల్చివేయడమా అని ఆయన ప్రశ్నించారు. తిరుమల, తిరుపతిలో నేటికీ ఎన్నో మఠాలు, మఠాధిపతులు, సాధు,సంతులు వారి శిష్య పరంపర కొనసాగుతోందన్నారు. మఠం ఆస్తుల జోలికి వస్తే తగు మూల్యం చెల్లించుకోక తప్పదనా ్నరు. మఠం కూల్చివేస్తే అది కోట్లాది మంది గిరిజనుల సంస్కృతిపై దాడి అని పేర్కొన్నారు. మఠం ఆస్తులు కాపాడుకునేందుకు ఆత్మార్పణ బలిదానాలకు సైతం తెగబడేందుకుతాము వెనుకాడేది లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల మనోభావాలు దెబ్బతీస్తే దేశవ్యాప్త ఉద్యమానికి సిద్ధమవుతామన్నారు.

మండలాలకు చేరిన రేషన్ స్మార్ట్ కార్డులు

కుప్పం, ఆగస్టు 26 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం పౌర సరఫరాల శాఖ ద్వారా మంజూరు చేస్తున్న కొత్త రేషన్ స్మార్ట్ కార్డులు మండల కేంద్రాలకు చేరాయి. ఈనెల 30వతేది నుంచి వీటిని ప్రభుత ్వ చౌక ధరల దుకాణాల వద్ద సచివాలయ సిబ్బంది, డీలర్లు, స్థానిక నేతలచే లబ్దిదారులకు పంపిణీ చేయనున్నారు. కుప్పం మండలానికి సంబంధించి 32600దాకా కొత్త కార్డులు వచ్చాయని తహశీల్దార్ చిట్టిబాబు తెలిపారు. ఈకార్డులో కుటుంబ సభ్యుల వివరాలు, క్యుఆర్ కోడ్, టోల్‌ఫ్రీ నెంబర్ తదితర వివరాలు ఉంటాయన్నారు. ఈనెల 30నుంచికొత్తకార్డులపంపిణీకి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

పికెఎం ఉడా ఛైర్మన్‌కు ఎంఆర్‌పిఎస్ నేతలచే సన్మానం

కుప్పం, ఆగస్టు 26 ప్రభాతవార్త

పలమనేరు-కుప్పం- మదనపల్లి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (పికెఎం ఉడా) ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబును మంగళవారం జిల్లా ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు ప్రకాష్ మాదిగ, కుప్పం కో ఇన్‌చార్జ్ వెంకటేష్ మాదిగల అధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కుప్పం ప్రాంతంలో పేద ప్రజలకు ఉచిత చికిత్స అందిస్తున్న డా॥ సురేష్‌బాబు గొప్ప వ్యక్తి అని పేర్కొన్నారు. ఆయనకు పికెఎం ఉడా ఛైర్మన్ పదవి రావడం ఆనందంగా ఉందన్నారు. అలాగే కూటమి ప్రభుత్వంలో మాదిగ జాతిని గుర్తించి రెస్కో డైరెక్టర్‌గా సతీష్‌ను నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నేతలు పాపన్న, శంకర్, రాఘవేంద్ర, గోవిందప్ప, వెంకటస్వామి, రవీంద్ర, జయప్ప, అజయ్, పళని, వెంకటేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కుప్పం ప్రజల కలనెరవేర్చిన సిఎం చంద్రబాబు

– మాజీ ఎమ్మెల్సీ గౌనివారి

శాంతిపురం, ఆగస్టు 26 ప్రభాతవార్త

హంద్రీ- నీవా ప్రాజెక్టు ద్వారా కుప్పం నియోజకవర్గానికి కృష్ణాజలాలు తెప్పించి సిఎం చంద్రబాబు నాయుడు కుప్పం ప్రజల కలనెరవేర్చారని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయలసీమలోని నాలుగు జిల్లాలకు సాగు, తాగునీరు హంద్రీ-నీవాద్వారా అందుతోందన్నారు. 2014-19మధ్య సిఎం చంద్రబాబునాయుడు హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ ప్రాజెక్టుకు 4182 కోట్లు ఖర్చు చేసి ఎనభైశాతం పనులు పూర్తి చేయించారన్నారు. మరలా కూటమి ప్రభుత్వం అధికారంలో రాగానే 3890కోట్లు విడుదల చేసి అధికారులకు డెడ్‌లైన్ విధించి పనులు పూర్తి చేయిం చారన్నారు. సుమారు 6లక్షల ఎకరాలకు సాగునీరు అందించే హంద్రీ-నీవా ప్రాజెక్టు పనులు పూర్తి చేసి సిఎం చంద్రబాబు నాయుడు మాటనిలబెట్టుకున్నారని ఆయన చరిత్రలో నిలిచిపోతారన్నారు. గతేడాది వైఎస్ జగన్ కుప్పంలోఉత్తుత్తిబిల్డప్ ఇచ్చారన్నారు. జగన్ పాలనలో రాయలసీమ ప్రాజెక్టులకు చేసింది శూన్యమన్నారు.

పంపిణీ సిద్ధంగా క్యూఆర్‌కోడ్ రేషన్‌కార్డులు

చౌడేపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన రేషన్ కార్డుల పంపిణీని మండల వ్యాప్తంగా చేపడుతున్నట్లు తహశీల్దార్ పార్వతి తెలిపారు. మండలంలో 13,059రేషన్ కార్డుల పంపిణీకి సిద్ధం చేశామన్నారు. ఆయా సచివాలయాలు, చౌకదుకాణం డీలర్లు, ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇస్తున్నామన్నారు. ప్రత్యేక ప్రతిభావంతులు, వయోవృద్ధులకు ఇళ్ళ వద్దనే అందజేస్తామన్నారు. క్యూఆర్‌కోడ్‌గల రేషన్‌కార్డులను కార్డుదారులందరికీ అందేలా చర్యలు తీసుకొంటున్నట్లు వివరించారు.

మట్టి వినాయక విగ్రహాలతోనే పూజలు

– మేయర్ అముద పిలుపు

చిత్తూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త:

వినాయకచవితి పండుగ సందర్భంగా పర్యావరణహితమైన మట్టి వినాయక విగ్రహాలను ప్రజలు పూజించాలని మేయర్ అముద పిలుపునిచ్చారు. చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం ప్రజారోగ్య విభాగం పర్యావరణ కార్యదర్శుల ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ అముద, మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లోకేష్‌లు ప్రజలకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ అముద , కమీషనర్ నరసింహప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే వినాయక చవితి పర్వదినంను పర్యావరణహితంగా మట్టితో చేసిన వినాయక విగ్రహాలను వినియోగించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కమీషనర్ మున్సిపల్ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బందికి మట్టి వినాయ విగ్రహాలను మేయర్, కమీషనర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలోశానిటరీఇన్స్పెక్టర్లు, వార్డుశానిటేషన్ అండ్ ఎన్విరాన్‌మెంట్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

గిరిబలిజ జీవోను ప్రభుత్వం రద్దు చేయాలని తహశీల్దార్‌కు వినతి

వెదురుకుప్పం, ఆగస్టు 26 ప్రభాతవార్త :

గిరిబలిజ కులం జీవోను ప్రభుత్వం రద్దుచేసి బలిజ కులం వారి మనోభావాలను కాపాడాలని తహశీల్దార్ బాబుకు మంగళవారం సంఘం నాయకులు వినతి పత్రం సమర్పించారు. వారు తహశీల్దార్‌తో మాట్లాడుతూ బలిజ కులం చాలా ప్రాచీనమైనదని వారి మనోభావాలు దెబ్బతీసేలా కూటమి ప్రభుత్వం జీవో 1793 తీసుకువచ్చిందన్నారు. గిరిబలిజ పేరుతో దొమ్మరి కులం వారికోసం ప్రభుత్వం జీవో తేవడం సరికాదన్నారు. గిరిబలిజలో బలిజ తీసివేసి మరో ఉన్నతమైన పదం చేర్చి వారికి సముచిత స్థానం కల్పించడం తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. బలిజ కులాల వారి మనోభావాలు దెబ్బతిసేలా గిరిబలిజ జీవో తీసుకురావడం సరికాదన్నారు. ఒక కులంను గౌరవించడం కొరకు మరో కులంను కించపరచడం సబబుకాదన్నారు. అనంతరం కూడిన డిమాండ్లతో కూడిన వినతి పత్రం తహశీల్దార్‌కు సమర్పించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రచార కార్యదర్శి గోపి రాయల్, తిరుపతి జిల్లా బలిజ సేన కమిటీ అధ్యక్షులు శ్రీరామ్ గోపిరాయల్, వెదురుకుప్పం మండల అధ్యక్షులు సి.దేవరాజులు, బలిజ సంఘం నాయకులు క్రిష్ణయ్య, ఆర్‌పిఎఫ్ కమిటీ అధ్యక్షులు భాస్కర్ రాయల్, సుమ్రణ్యం తదితరులు పాల్గొన్నారు.

ముందస్తుగా బృందావన్ పాఠశాలలో వినాయకచవితి సంబరాలు

చిత్తూరురూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త:

చిత్తూరు పట్టణం, సంతపేటలోని బృందావన్ సీనియర్ సెకండరీ పాఠశాల నందు పాఠశాల వ్యవస్థాపకులు శైలజ, డైరెక్టర్ ప్రియలు వినాయకచవితి సంబరాలను పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. వినాయకచవితి ప్రాశస్త్య గురించి తెలుగు ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేయడం, విద్యార్థులు గణనాధునిపై విభిన్న నృత్యాలను ప్రదర్శించడం, ఆకులు, పుష్పాలతో వివిధ రూపాలలో వినాయక ప్రతిమలను తయారుచేయడం, భక్తి పాటలను గానం చేయడం ఎంతో కోలాటంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాలనే పూజిద్దాం

– ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్

చిత్తూరురూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త:

చిత్తూరు నియోజకవర్గ ప్రజలు పర్యావరణ పరిరక్షణకు మట్టితో చేసిన వినాయకవిగ్రహాలను పూజించాలని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పిలుపునిచ్చారు. ప్రజలు పర్యావరణహితమైన, ప్రకృతికి దగ్గరైన మట్టితో చేసిన వినాయక స్వామి విగ్రహాలను పూజించాలని, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, హానికర రంగులతో కూడిన విగ్రహాలను చెరువులో నిమజ్జనం చేయడం ద్వారా జలచరాలతో పాటు పర్యావరణానికి హాని కలుగుతుందన్నారు. మార్గదర్శకాలనుప్రతిఒక్కరుపాటించాలని కోరుతూ నియోజకవర్గ ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు.

గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ పట్ల హర్షం

చిత్తూరురూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త:

ఆదర్శ జీవీ కుప్పానాయుడు వారసత్వాన్ని కొనసాగిస్తాం : కందారపు మురళి

పుత్తూరు రూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త: పోస్ట్ గ్రాడ్యుయేషన్, పీహెచ్‌డీ పూర్తి చేసి ఉద్యోగాల వెంట పడకుండా సామాన్యుల జీవితాలల్లో మార్పు కోసం ఉత్తర కోస్తా, మెదక్, ఆదిలాబాద్ లాంటి వివిధ ప్రాంతాల్లో గిరిజనులు, దళితుల ఉద్ధరణ కోసం జీవించిన ధన్య జీవీ కామ్రేడ్ రావిళ్ళ కుప్పానాయుడుని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కంధారపు మురళి వ్యాఖ్యనించారు. పుత్తూరు మండలం రామసముద్రం గ్రామానికి చెందిన రావిళ్ళ కుప్పానాయుడు 14వ వర్ధంతి సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో పుత్తూరులోని ఓ ప్రైవేటు ఫంక్షన్ శ్రాలులో సంస్కరణ సభను సీఐటీయూ పట్టణ కార్యదర్శి వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. కామ్రేడ్ కుప్పానాయుడుకి వారసులుగా జీవించడమే ఆయనకిచ్చే ఘనమైన నివాళిగా కంధారపు మురళి అన్నారు. కార్యక్రమంలో కుప్పానాయుడు బంధువులు గోపాల్‌నాయుడు, భాస్కర్‌రావు, సీఐటీయూ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

గుంటకింద పల్లిలో మాతమ్మ ఆలయం

శ్రీకాళహస్తిరూరల్,ఆగస్టు 26 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి మండలంలోని గుంటకింద పల్లి గ్రామంలో నూతనంగా రేణుకా పరమేశ్వరి (మాతమ్మ) ఆలయాన్ని గ్రామస్తుల సహకారంతో నిర్మించారు.ఈ ఆలయం కుంబాభిషేకాన్ని వయ్యాల కృష్ణారెడ్డి అధ్వర్యంలో నిర్వహించారు. మంగళవారం ఉదయం నుంచి పూజా,అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాలు ఆధ్యాత్మికచింతనకు నిదర్శనాలని భావించే గ్రామస్తులు తమ గ్రామాల్లో ఆలయాలను నిర్మించుకుంటున్నారు. మంగళవారం నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాల్లో శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వారి సహచరులు పాల్గొన్నారు. వారికి ఆలయ మర్యాదలతో వయ్యాల కృష్ణారెడ్డి సారధ్యంలో పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. హోమాలుల నిర్వహించారు. శ్రీనివాసులుతో పాటు పోలసామి స్వర్ణమూర్తి మావళ్ళి పల్లి వెంకటేష్‌నాయుడు, సురేష్, పసల కృష్ణయ్య, ఆవుల శ్రీనివాసులు, అంకయ్య, చందు తదితరులు పాల్గొన్నారు.

ఎంజిఎంలో రక్తదాన శిబిరం

శ్రీకాళహస్తి,ఆగస్టు 26 ప్రభాతవార్త

శ్రీకాళహస్తిలోని ఎంజిఎంలో మంగళవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఎంజిఎం చైర్మెన్ గుడ్లూరు మల్లికార్జున్‌నాయుడు 68వ జన్మదిన సందర్భంగా సామాజిక కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. తిరుపతి ఎస్‌విఎస్ చారిటబుల్ ట్రస్టు సహకారంతో బ్లడ్ డోనేషన్ క్యాంపు నిర్వహించారు.ఎంజిఎం సారధ్యం లో ఇప్పటికి 26 సార్లు క్యాంపు నిర్వహించారు. మంగళవారం క్యాంపులో 150 మంది పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం ఇచ్చారు. అలాగే రెడ్ క్రాస్ సంస్థ ఎంజిఎం హాస్పిటల్‌కి వచ్చే ప్రతి ఒక్కరికి ఉచితంగా డాక్టర్ కన్సెలేషన్ సేవలు అందించారు.అలాగే ఎముకల పటుత్వ టెస్టును సుమారు 200 మందికి నిర్వహించారు. ఎంజిఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ సారధ్యంలో ఏర్పాటు చేసారు.

కుమారస్వామికి ప్రత్యేకాలంకారం

శ్రీకాళహస్తి,ఆగస్టు 26 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న విజ్ఞాన గిరిపై వెలసిన కుమారస్వామి ఆలయంలో వెలసిన సుబ్రమణ్యం స్వామికి మంగళవారం సందర్భంగా ప్రత్యేకాలంకారాలు నిర్వహించారు. అలాగే పట్టణంలోని తేరు వీధిలోనూ, ఆలయంలో వెలసిన చెంగల్వరాయస్వామి, రంగుల గోపురం వద్ద ఉన్న సుబ్రమణ్యం స్వామికి ప్రత్యేకాలంకారాలు అభిషేకాలు నిర్వహించారు. కుమారస్వామి కొండపై అలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో షోడషాభిషేకాలు జరిపారు. స్వామికి చేపట్టిన చందనా లంకారం ప్రత్యేకాకర్షణగా మారింది. స్వామిని దర్శించుకొనుటకు భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

పంచముఖ వినాయకుడు:ప్రత్యేకాకర్షణ

శ్రీకాళహస్తి,ఆగస్టు 26 ప్రభాతవార్త

శ్రీకాళహస్తిలోని పెండ్లిమండపం వద్ద వినాయక చవితి, జాతర సందర్భంగా విగ్రహాల ఏర్పాటు ప్రత్యేకాకర్షణగా ఉంటుంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది వినాయక చవితి సందర్భంగా 'పంచముఖ' వినాయకుని ప్రతిష్టించారు. కైకాల సంఘం సారధ్యంలో ఏర్పాటు చేసిన ఈ విగ్రహం ప్రత్యేకాకర్షణగా మారింది.ఇప్పటికే మండపాన్ని విద్యుత్ దీపాలతో దేదీప్యమానంగా తీర్చి దిద్దారు. వినాయక చవితి సందర్భంగా ఇటు అటు నగరి వీధిలో విద్యుత్ దీపాల కాంతితో ముస్తాబు చేసారు.

కోలాను సత్కరించిన మిత్రబృందం

శ్రీకాళహస్తి,ఆగస్టు 26 ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన కోలా ఆనంద్‌ను మంగళవారం మిత్రబృందం సత్కరించారు. ఆయన నివాసంలో హాజరై దుశ్శాలువతో సత్కరించి పూలతో ముంచెత్తారు.శ్రీకాళహస్తి పట్టణంలో ఎవరికి ఏ అవసరం వచ్చినా, అపద వచ్చినా నేనున్నానని ముందుండే నాయకునికి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్ష పగ్గాలు ఇవ్వటంతో మిత్రుల్లో ఆనందోత్సాహాలు చోటు చేసుకున్నాయి.దాంతో ఆయన ఇంటి వద్ద సందడి చోటు చేసుకుంటుంది.ఈ నేపథ్యంలో నవయుగ విఎల్ నారాయణ, పసల రవి వారి మిత్రులు కలసిసత్కరించారు.

విద్యార్థులకు పారిశ్రామిక అవగాహన

శ్రీకాళహస్తి,ఆగస్టు 26 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి ఆర్‌పిబియస్ జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం పారిశ్రామిక అవగాహన కోసం క్షేత్రస్థాయి అవగాహన కార్యక్ర మాలను ఏర్పాటు చేసారు.శ్రీకాళహస్తి పట్టణంలోని పానగల్‌లోని సాయి హేమంత్ మోటార్స్ ఆటో మొబైల్ షోరూంకు తీసుకెళ్లారు. ఈ కార్యక్రమాలను పాఠశాల ఇన్‌స్ట్రక్టర్ కుమారి నాయకత్వంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో ద్విచక్రవాహనాల తయారి విధానం,ఆటోమొబైల్ రంగంలో వినియోగిస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వివరించారు. భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు వంటి విషయాల్లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. శ్రీకాళహస్తిలోని బాలుర జిల్లా పరిషత్ పాఠశాల విద్యాపరంగాను ఎన్నో చైతన్య సదస్సులు నిర్వహిస్తూ తల్లిదండ్రుల ప్రసంశలను పొందుతున్నారు.

శివయ్య సేవలో అతిథి

శ్రీకాళహస్తి,ఆగస్టు 26 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరుని సేవలో మంగళవారం నారాలోకేష్ వ్యక్తిగత సాహాయకులు నరేష్ పాల్గొన్నారు. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వచ్చిన నరేష్‌కు మాజీ కౌన్సిలర్, తెలుగుదేశం మీడియా ప్రతినిధి నాగమల్లి దుర్గా ప్రసాద్,బబాలాజిలు ఏర్పాట్లు పర్యవేక్షించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం ప్రాధాన్యతను కూటమిప్రభుత్వం వచ్చిన తరువాత ఆలయంలో చేపట్టిన అభివృద్ధి గురించి వివరించారు.స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వారికి ఆలయ మర్యాదలతో వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనాలు,స్వామి అమ్మవారి చిత్రపటాలు,తీర్థ ప్రసాదాలు అందించారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ మండలంలో వేగవంతం

రేణిగుంట ఆగస్టు 26 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ నేతల ఫోటోలు లేకుండా అతి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ రేణిగుంట మండలంలో మంగళవారం వేగవంతం అయింది. మండలంలోని అన్ని గ్రామాల్లో రేణిగుంట పట్టణంతో సహా టిడిపి నేతలు రెవిన్యూ అధికారులతో కలిసి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి సహకరిస్తున్నారు. రేణిగుంట బుగ్గ వీధిలో రేణిగుంట పట్టణ టిడిపి అధ్యక్షుడు మహబూబ్ బాషా పర్యవేక్షణలో టిడిపి సీనియర్ నేతలు నవాబు ప్రభుత్వ అధికారులతో పంపిణీ జరిగింది. గాజుల మండ్యం పంచాయతీలో టిడిపి సీనియర్ నేత మాజీ సర్పంచ్ శ్రీ రాజ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. వీఆర్వో విశ్వనాథం, వీఆర్ఏ లలిత తదితరులు పాల్గొన్నారు..

స్వయం ఉపాధి పై మహిళా రైతులకు శిక్షణ

రేణిగుంట ఆగస్టు 26 ప్రభాతవార్త రేణిగుంట మండలం చైతన్యపురం రాస్ కృషి విజ్ఞాన కేంద్రం చిత్తూరు వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ), సహకారంతో కరకంబాడి గ్రామం నందు మంగళవారం మహిళా రైతులకు స్వయం ఉపాధి పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు .రాస్ కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ సైంటిస్ట్ హెడ్ డా.ఎస్.శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలో గత 32 సంవత్సరాలుగా రాస్ కృషి విజ్ఞాన కేంద్రం చేపడుతున్న వివిధ కార్యక్రమాలు, రైతు సంఘాల ప్రాముఖ్యత, భూసార పరీక్ష ఆధారిత ఎరువుల యాజమాన్యం, వ్యవసాయ డ్రోన్ ల వినియోగం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. గృహ విజ్ఞాన శాస్త్రవేత్త బి.దివ్య సుధ మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి పై ఎంతైనా దృష్టి సారించాల్సిన అవశ్యకత ఉందన్నారు. కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్త హెడ్ శ్రీనివాసులు, గృహ విజ్ఞాన శాస్త్రవేత్త దివ్య సుధ ,సహాయ వ్యవసాయశాఖ అధికారి శైలజ, ఐ.సి.డి.ఎస్. సూపర్వైజర్ హైమావతి మహిళలు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి... కామరాజు...

రేణిగుంట ఆగస్టు 26 ప్రభాతవార్త : సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్త తీసుకోవాలని రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర హెల్త్ సూపర్వైజర్ కామరాజు అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బాలకృష్ణ నాయక్ ఆదేశాల మేరకు రేణిగుంట మండల వైద్యాధికారి చక్రపాణి సూచనలతో హెల్త్ సూపర్వైజర్ కామరాజు, డెమో కిరణ్ కుమార్ తమ సిబ్బందితో రేణిగుంట బిసి బాలుర హాస్టల్ ను మంగళవారం సందర్శించారు. హాస్టల్ ప్రాంగణంలో పారిశుద్ధాన్ని పరిశీలించారు.

నేడు నవసంధి వినాయకులకు సారె:

శ్రీకాళహస్తి,ఆగస్టు 26 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న నవసంధి వినాయకులకు బుధవారం ఉదయం 8గంటలకు సంప్రదా యబద్ధంగా సారె అందించుటకు సన్నాహాలు చేస్తున్నట్లు ఇఓ డి.బాపిరెడ్డి మంగళవారం వివరించారు. పాతాళ గణపతి,బుణ గణపతి,నాట్యగణపతి, స్కిట్ కళాశాలలో విజయ గణపతి, జలవినాయక స్వామి వారికి సారె అందించుటకు సన్నాహాలు జరుగుతున్నాయి.కాగా సెప్టెంబర్ 1 సోమవారం సంప్రదాయబద్ధంగా కాణిపాకంలోని వరసిద్ధి వినాయక స్వామికి సారె అందించుటకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.

ప్లాస్ట్ ఆఫ్ పారిస్ వద్దు మట్టి విగ్రహమే ముద్దు

తిరుపతి విద్య, ఆగస్టు 26 ప్రభాతి వార్త.

తిరుపతిలోని స్థానిక విష్ణు నివాసం ఎదుట ఉన్న శ్రీ మహాలక్ష్మి జీపు, సుమో యూనియన్ అసోసియేషన్ తిరుపతి జనసేన నేత రాజేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేశారు. మంగళవారం అసోసియేషన్ ఆధ్వర్యంలో 500 మట్టి విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు, టిడిపి సీనియర్ నాయకులు కృష్ణ యాదవ్,ఆనంద్ యాదవ్ బాబు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి విగ్రహాలు నీటిలో కరిగి సహజంగా కలిసిపోతాయని,వాటి వల్ల ఎలాంటి కాలుష్యం జరగదని నిపుణులు వివరించారు.పర్యావరణాన్ని రక్షించుకోవాలంటే ప్రతిఒక్కరూ గణేశ్ నవరాత్రి వంటి పండుగల్లో మట్టి విగ్రహాలను మాత్రమే పూజించాలన్నారు.ఈ సందర్భంగా పర్యావరణ శాఖ అధికారులు కూడా ప్రజలకు అవగాహన కల్పిస్తూ,మట్టి విగ్రహాలను పూజించడం ద్వారా భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన నీరు, ప్రకృతి వనరులు అందిస్తాం అని తెలిపారు.

వేదిక్ లో ఘనంగా సామవేద ఉపాకర్మ

తిరుపతి విద్య, ఆగస్టు 26 ప్రభాత వార్త.

ఎస్వీ వేద విశ్వవిద్యాలయంలో సామవేద ఉపాకర్మ శాస్త్రోక్త పద్ధతిలో భక్తిశ్రద్ధలతో వైభవంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఆధ్యాత్మిక వాతావరంలో జరిగిన ఈ కార్యక్రమంతో వర్సిటీ ప్రాంగణం వేద మంత్రాల ఘోషతో హోరెత్తింది. ప్రతి ఏడాది భాద్రపద శుక్లపక్షహస్తా నక్షత్రంలో ఉపాకర్మ నిర్వహించడం వేద సంప్రదాయంగా కొనసాగుతోంది.ఈ కర్మ కేవలం శరీర శుద్ధికే పరిమితం కాకుండా, విద్యార్థుల మనోశుద్ధి, బుద్ధిశుద్ధి,విద్యాభివృద్ధికి పునాది వేస్తుందని వర్సిటీ అధ్యాపకులు, పండితులు వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శరీర శుద్ధికోసం పంచగవ్య ప్రాసన, సర్వపాతక నివారణార్థం మహాసంకల్ప స్నానం, విద్యాభివృద్ధికోసం నూతన యజ్ఞోపవీత ధారణ, ఋషి, దేవత, పితృ పూజలు, నవగ్రహ హోమం వంటి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉపాకర్మకు సామవేద విభాగాధ్యక్షులు డాక్టర్ గిరిజాప్రసాద్‌షడంగిపర్యవేక్షణ వహించగా, విభాగ అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు

పాకాల, ఆగస్టు 26, ప్రభాతవార్త

పాకాల మండలం పాకాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో అన్న దాతలు ఆర్థికంగా స్వయం శక్తిగా ఎదగటానికి అవగాహన కార్యక్రమం మంగళవారం రోజున నిర్వహించామని సింగల్ విండో చైర్మన్ కృష్ణమనేని సావిత్రి తెలిపారు. సదస్సు కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు బోయపాటి నాగరాజు నాయుడు, సింగల్ విండో డైరెక్టర్లు జెన్నె ఆనంద్, కిరణ్ కుమార్, జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మేనేజర్ చక్రవర్తి, సీఈఓ మురళి నాయుడు, సూపర్వైజర్ దొరస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా సింగల్ విండో చైర్మన్ కృష్ణవేణి సావిత్రి మాట్లాడుతూ ఆర్థిక నిరక్షరాస్యత గురించి రైతులకు అవగాహన కార్యక్రమం తెలియజేశారు. రైతులను ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి మా సహకారం ఎల్లపుడు ఉంటుందని, బ్యాంకు ద్వారా రైతులకు రుణసదుపాయం ఎల్లవేళలా అందిస్తామని తెలియజేశారు. రైతులు క్షేత్రస్థాయిలో ఖాతాదారులుగా నమోదు చేసుకోవాలని వివరించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారం ఉన్నందు వలన రైతులకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రైతులు, ఖాతాదారులు పాల్గొన్నారు.

పాకెట్ ఫ్రెండ్లీగా రేషన్ స్మార్ట్ కార్డులు

గంజి మాధవయ్య

పుత్తూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త రూరల్ మండలంలోని నేసనూరు, తిరుమలకుప్పం పంచాయతీల్లో మంగళవారం రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరక్టర్ గంజి మాధవయ్య రేషన్ స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో వీధిలోకి రేషన్ సరుకుల వ్యాన్ ఎప్పుడొస్తుందో, నెలలో ఏ తేదీన వస్తుందో తెలియక జనం ఎదురు చూస్తూ, ఇబ్బంది పడేవారని తెలిపారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం నెలలో ఒకటి నుంచి 15వ తేదీ వరకూ సెలవు రోజుల్లో కూడా రేషన్ సరుకులను వినియోగదారులకు అందిస్తోందన్నారు. అలాగే గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ఫోటోతో కార్డులు ఇచ్చారన్నారు. ఇపుడిస్తున్న స్మార్ట్ కార్డులు పాకెట్ ఫ్రెండ్లీగా వుంటాయన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు అరవ బాలాజీ, ప్రధాన కార్యదర్శి హేమంత్, పరమేశ్వర మంగళం సింగిల్ విండో అధ్యక్షుడు మోహన్‌రాజు, డైరక్టర్ భాస్కర్, ఇంకా నాయకులు మోహన్, జెసిబి చిన్న, హరి, శరవణ, మనోహర్, రమేష్, సురేష్, సుబ్బు, ఈశ్వర్‌ప్రసాద్, గిరి, సుధాకర్ పాల్గొన్నారు.

సమగ్ర సస్యరక్షణ తోనే అధిక దిగుబడులు

పుత్తూరు రూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త:

పుత్తూరు మండలంలోని అమరంకండ్రిగ గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ఆచార్య ఎన్‌టీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయంకు చెందిన జిల్లా ఏరువాక కేంద్రం(డాట్ సెంటర్) కో-ఆర్డినే టర్, ప్రిన్సిపల్ సైంటిస్టు రామకృష్ణారావు పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం అడవి పందులు సమస్య ఎక్కువగా ఉన్నందు వలన రైతులకు అడవి పందుల యాజమాన్యం గురించి రైతులకు వివరంగా వివరించి అవగాహన కల్పించారు. వరి, వేరుశనగ, మామిడి పంటలో ఆశించే పురుగులు, తెగుళ్ళ నివారణ కోసం సమగ్ర సస్యరక్షణ పద్ధతుల గురించి రైతులకు వివరించారు. వ్యవసాయ అధికారి కోదండయ్య మాట్లాడుతూ అన్నదాతసుఖీభవ పీఎం కిసాన్, వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాల గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కోదండయ్య, రైతు సేవా కేంద్రం, అమరం కండ్రిగ వీహెచ్ఏలు ప్రియాంక, మునెమ్మ, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణేష్ ఉత్సవాలు

పుత్తూరు రూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త:

పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరు లో వృక్షశాస్త్ర విభాగ ఆధ్వర్యంలో గణేష్ చతుర్థి ఉత్సవాలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా 'గో గ్రీన్' నినాదాన్ని ప్రధానంగి ఎత్తి చూపుతూ మట్టి విగ్రహంతో గణేష్ పూజలు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ పద్ధతిలో ఏక వింశతి పత్రులతో గణనాథు నికి పూజలు చేశారు. లడ్డు వేలంలో గణేష్ లడ్డు 15 వందలకు వేలం వేశారు. ఈర్న్‌వీల్ లెర్న్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వివిధ పత్రులను సేకరించి కళాశాల సిబ్బంది, సహ విద్యార్థులకు విక్రయించారు. ఈ ఉత్సవాల్లో కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమౌళి, బాలరాజు, వైస్ ప్రిన్సిపాల్ కోటేశ్వరయ్య, వృక్షశాస్త్ర విభాగపు అధ్యాపకులు కోటేశ్వరరావు, పద్మావతి, సృజనా ఇతర అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్టీసి బస్సు కండక్టర్ నిజాయితీ

తిరుపతి(రవాణ),ఆగస్టు 26ప్రభాతవార్త:

తిరుపతి-విజయవాడ మధ్య నడిచే గవర్నర్‌పేట డిపో ఆర్టీసి బస్సు లో ప్రయాణీకురాలు పోగోట్టుకున్న విలువైన నగలు బ్యాగ్‌ను తిరిగి కండక్టర్ నిజాయితీతో అప్పగించారు. ఆర్టీసి బస్సులో ఓ ప్రయాణీకు రాలు బ్యాగ్‌ను పోగొట్టుకుంది. అందులో నల్లపూసలదండ,5గ్రాముల ఉంగరాలు, కాలి గజ్జెలు, కడియాలు,వెండిమొలత్రాడు ఉన్నాయి. ఈ బ్యాగ్‌ను రాత్రి విధులు నిర్వహించిన బస్సు కండక్టర్ ద్వారా వాకాడు డిఎంకి అప్పగించారు.

ఏపీ ఆర్ సెట్ కన్వీనర్ గా సురేంద్ర బాబు

తిరుపతి విద్య, ఆగస్టు 26 ప్రభాత వార్త.

ఎస్వీయూ గ్రంథాలయ అధికారి,పరీక్షల విభాగం డీన్ ప్రొఫెసర్ సురేంద్రబాబు ఏపీఆర్ సెట్ కన్వీనర్‌గా నియమితులయ్యారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య మధుమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు. 2024..25 విద్యాసంవత్సరానికి ఆయన రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో పీహెచ్డీ ప్రవేశాల ప్రక్రియ చేపట్టనున్నారు. ఈ మేరకు మంగళవారం ఎస్వీయూ వీసీ అప్పారావు,రిజిస్ట్రార్ భూపతినాయుడు నియామకపత్రాలను అందజేశారు.

తిరుపతి డివిజన్

సత్యవేడులో సమస్యలపై మంత్రికి ఎమ్మెల్యే వినతి

సానుకూలంగా స్పందించిన మంత్రి సవిత

నారాయణవనం, ఆగస్టు 26 ప్రభాతవార్త : సత్యవేడు బాలుర బిసి గురుకుల పాఠశాలను ఇంటర స్థాయికి పెంచాలని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తిరుపతికి మంగళవారం విచ్చేసిన బిసి సంక్షే మ శాఖ మంత్రి సవితకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఈ బిసి గురుకుల పాఠశాలలో 10వ తరగతి వరకు వుందని, దాన్ని ఇంటర్ స్థాయికి పెంచినట్లతే ప్రతి ఒక్క పేద బిసి విద్యార్థికి న్యాయం చేసినట్టు అవుతుందన్నారు. అంతకుముందు మంత్రి సవితను దుశ్శా లువ, పలూమాలతో సత్కరించారు. ఎమ్మెల్యే ఇచ్చిన వినతిపత్రం అ మేరకు త్వరలోనే తప్పక న్యాయం చేస్తానని హామి ఇచ్చారు.

దానుకుప్పం-టిపికోట రోడ్లపై అధికారులు కనికరించాలి :

సత్యవేడు నియోజకవర్గంలోని నాగలాపురం మండలంలోని దానుకుప్పం హైవే రోడ్డులను వెంటనే ప్రారంభించాలని, అలాగే టిపి కోట రోడ్డు దుస్థితిని గుర్తించి మరమ్మతు పనులను చేయించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వేంకటేశ్వర్, జెసి శుభం భన్సల్, తుడా ఛైర్మన్ డాలర్ దివాకర్‌రెడ్డిలను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మంగళవారం వినతిపత్రం అందించి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిచ్చాటూరు మండలకేంద్రంలోని అరణియార్‌ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి మరో 40లక్షల రూపాయాల అదనపు నిధులను మంజూరు చేసి అభివృద్ధి చేయాలని కోరారు. దీంతో పక్కనే వున్న తుడా ఛైర్మన్‌కు నిధుల మంజూరుకు కలెక్టర్ సిపార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఇఇ వెంకటశివారెడ్డి పాల్గొన్నారు.

నేడు కన్యాకుమారి సినిమా విడుదల

తిరుపతి హెల్త్, ఆగష్టు 26 ప్రభాతవార్త ః

నేడు తిరుపతిలో రిలీజ్ కానున్న కన్యాకుమారి చిత్రాన్ని ప్రేక్షకులు విజయవంతం చేయాలని సామాజిక కార్యకర్త ఆర్కాట్ కృష్ణప్రసాద్ తెలిపారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, చిత్రం ప్రతినిధి ఛత్రపతి మాట్లాడారు. సినీ నిర్మాత చింత సతీష్‌రెడ్డి, దర్శకత్వం సుజన్, హీరో చరణ్, హీరోయిన్ గీత నూతన హీరోహీరోయిన్ల గ్రామీణ ప్రాంతంలోని రైతు బిడ్డ, పట్టణంలో సాఫ్ట్‌వేర్ అమ్మాయి మధ్య జరిగే ప్రేమ, పల్లెటూరు వాతావరణంతో ఏవిధంగా ఉంటుందో అనే తరహాలో ఈ చిత్రాన్ని తీయడం జరిగిందన్నారు. తిరుపతి జిల్లా వాసులు నటించిన ఈ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు కన్యాకుమారి సినీ చిత్రానికి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. చిత్రం ప్రతినిధి బృందం, ఆర్టిస్టులు పాల్గొన్నారు.

టోల్ ప్లాజాలో రక్తదాన శిబిరం

వడమాలపేట, ఆగస్టు 26 ప్రభాతవార్త:

వడమాలపేట మండలం ఎస్వీ పురం టోల్ ప్లాజా వద్ద మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తిరుపతి విజయశ్రీ బ్లెడ్‌సెంటర్ వారు రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 10 మంది యువకులు రక్తదానం చేశారు. అలాగే తిరుపతి వాసన్ఐ కేర్ ఆస్పత్రివైద్యులు టోల్ ప్లాజా సిబ్బందికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు రవిరాజు, బాబురావు, రామ్మోహన్‌వర్మ, డాక్టర్లు వెంకటేష్, బాలకృష్ణ, టెక్నిషియన్స్ కీర్తి, అశ్విని, టోల్ ప్లాజా సూపర్ వైజర్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ నడివీధుల్లో కొలువు ధీరిన బొజ్

పోలేరమ్మ జాతరలో సామాన్య భక్తులకే దర్శనానికి ప్రాధాన్యత : ఎమ్మెల్యే

వెంకటగిరి, ఆగస్టు 26, ప్రభాతవార్త

సెప్టెంబర్ నెల 10,11 తేదీల్లో జరగబోవు వెంకటగిరి గ్రామ శక్తి స్వరూపిణి పోలేరమ్మ జాతరలో అమ్మవారిని దర్శించుకునేందుకు సామాన్య భక్తులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. పోలేరమ్మ జాతర ఏర్పాట్లపై వెంకటగిరి మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిపిల పేరుతో విచ్చలవిడిగా అందర్నీ వెళ్ళనీకుండా కట్టడి చేయాలని అధికారులకు సూచించారు. సామాన్య భక్తులందరికీ దర్శన భాగ్యం కల్పిస్తామని చెప్పారు. పోలేరమ్మ అమ్మవారిని నిరూపణకు తీసుకెళ్లేందుకు సాయంత్రం మూడు గంటలకే గ్రామోత్సవం నిర్వహించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ముందుగా గ్రామోత్సవం నిర్వహిస్తే భక్తులందరూ అమ్మవారిని

దర్శించుకుంటారని తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. 100, 200, 300 రూపాయల టికెట్లు మాత్రమే ఉంటాయని తెలిపారు. గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా మాట్లాడుతూ భక్తులకు ఏర్పాట్లు చేసే విషయంలో అధికారులందరూ సమన్వయతో పని చేయాలని సూచించారు. దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల కోసం ప్రత్యేకంగా బస్సులు నడపాలని డిపో మేనేజర్‌కు సూచించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా ఏర్పాటు చేయాలని తెలిపారు. డి.ఎస్.పి గీత మాట్లాడుతూ 1000 మందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు. డ్రోన్ కెమెరాలు, సీసీ కెమెరాలుతో గట్టి నిఘ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ నక్క భానుప్రియ, ఆలయం ఈవో ఏవి శ్రీనివాసులు రెడ్డి, సిఐ ఏవి రమణ, తాసిల్దార్ నరసింహారావు, కమిషనర్ వెంకటరామిరెడ్డి, ఎంపీడీవో నరసింహులు, ఎక్సైజ్ సీఐ సూర్యనారాయణ రావు, విద్యుత్ శాఖ, ఆర్ అండ్ బి, తదితర శాఖల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

గూడూరు డివిజన్

మట్టి వినాయక ప్రతిమలనే వాడండి

- జే.వి.వి.అధ్యక్షుడు వేగూరు రాజేంద్రప్రసాద్

గూడూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త

గూడూరు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వినాయక చవితి పండగ నాడు ప్రజలందరూ మట్టి వినాయక ప్రతిమలనే వాడండి అని గోడపత్రికలను విడుదల చేశారు. జేవివి అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కెమికల్స్ కలిపిన ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేసినందువలన నీరు కలుషితం అవటమే కాకుండా నీటిలోని జీవరాశులు కూడా చనిపోయే ప్రమాదం ఉంది, అంత కాకుండా మనం భక్తిశ్రద్ధలతో పూజించిన వినాయక ప్రతిమలు కాలుష్యానికి కారణం కాకూడదు . అందు వల్ల మట్టి వినాయక విగ్రహాలను వాడాలని కోరారు. మన ఇళ్లలో వినాయక చవితి జరుపుకున్న తర్వాత ఆ మట్టి వినాయక విగ్రహాన్ని మన ఇంట్లో ఉన్నటువంటి పూల కుండీలోనే నిమజ్జనం చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వేగూరు రాజేంద్ర ప్రసాద్, నాగరాజు, సుబ్బారావు, అరుణ్ కుమార్, మస్తాన్, సుమన్ రెడ్డి, ఇబ్రహీం, రజినీకాంత్, శ్రీనివాసచారి, పసల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా రేషన్ సరుకులను అరికట్టడం కోసమే స్మార్ట్ కార్డుల పంపిణీ

- తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి

గూడూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త

రేషన్ దోపిడీని అరికట్టడం కోసమే కూటమి ప్రభుత్వం స్మార్ట్ కార్డులను ప్రవేశ పెట్టిందని తిరుపతి పార్ల మెంట్ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గూడూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలోని చౌక దుకాణాల వద్ద స్మార్ట్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రేషన్ కార్డుల పై ముఖ్య మంత్రి పోటోలు వేసుకున్నారని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం పారదర్శకంగా క్యూఆర్ కోడ్‌తో కార్డులను ముద్రించి లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈనెల 30 వరకు స్మార్ట్ కార్డుల పంపిణీ జరుగుతుందన్నారు. త కార్యక్రమంలో 24 సొసైటీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, చెన్నూరు నీటి సంఘం అధ్యక్షులు యారమాపు హేమ కుమార్ రెడ్డి, అల్లం కృష్ణయ్య, కటికాల శ్రీనివాసులు, అంకమ్మ, భాస్కర్, శ్రీనివాసులు, శైలజ, వెంకటేష్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన దానికోసమే అక్రమ కేసులు పెట్టే సమస్య లేదు

చిల్లకూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త

చిల్లకూరులోని పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ కొంత మంది వైసీపీ నాయకులు జిల్లా జైల్లో శిక్ష అనుభవిస్తున్న వేమారెడ్డికుమార్ స్వామి రెడ్డిని ములాకత్తులో కలిసి అనంతరం వారు మాట్లాడుతూ వైసిపి నాయకులు పైన అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపిస్తున్నారని చెప్పడంతో వెంటనే స్పందించిన మండల పార్టీ అధ్యక్షుడు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని మోమిడి గ్రామంలో ఈనెల మొదటి వారంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎస్.కె జాకీర్ అహ్మద్ ఇంటిపై అదే గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు చిల్లకూరు మండలం ఉపాధ్యక్షులు వేమారెడ్డి కుమార్ స్వామి రెడ్డి అనుచరులు కొంతమంది రాత్రి సమయంలోజాకీర్ అహ్మద్ ఇంటిపై దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో జాకీర్ భార్యకు తలకు తీవ్ర గాయం అయింది. అయితే ఈ విషయంపై చిల్లకూరు ఎస్సై సురేష్ బాబుకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న విషయం తెలిసింది. అయితే ఈ దాడికి పాల్పడిన 6 మందిని అదుపులో తీసుకొని జైలుకి పంపడం జరిగింది. అయితే దాడి జరిగిన సమయంలో కుమారస్వామి రెడ్డి ఎక్కువ సార్లు ఫోన్ కాల్స్ ఆధారంగా దీనిపై పూర్తిగా విచారణ చేపట్టగా ఈ దాడికి ప్రధాన సూత్రధారి అయినటువంటి వేమారెడ్డి కుమారస్వామి రెడ్డిని విచారణలో నిర్ధారించి కేసు నమోదు చేసి కోర్టుకు హాజరపరిచి జైలుకు పంపడం జరిగింది. తప్ప మరొకటి లేదన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చిల్లకూరు పట్టాభి రామ్ రెడ్డి, ఓదూరు సత్యనారాయణ రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, చాక్రరీ యశ్వంత్, మేఘనూర్ వెంకట కృష్ణయ్య, ఎస్కే జాహిర్ అహ్మద్, ఈదురు శివయ్య, మరి కొంత మంది నాయకులు ఉన్నారు.

ఉపాధి పనుల్లో అక్రమాలకు పాల్పడే వారిపై చర్యలు: పిడి

బాలాయపల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్త

ఉపాధి హామీ పథకం పనుల్లో అక్రమాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామని డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్ తెలిపారు. మండలంలోని ఓట్లపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులను ఆకస్మిక తనిఖీ చేశారు. కూలీల సంఖ్య పెంచాలని, సగటు కూలీ 307రూపాయలు వచ్చేలా పనులు చేయించాలని సిబ్బందిని ఆదేశించారు. రైతులను హార్టికల్చర్,ఇతర వ్యక్తిగత పనులకు ప్రోత్సహించాలని వారి తలసరి ఆదాయం పెరిగేందుకు కృషి చేయాలని తెలిపారు. పని చేసే అన్ని కుటుంబాలకు 100రోజులు పూర్తి చేయించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ రిజిస్టర్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పెండింగ్ వేతనాలు గురించి కూలీలు ఆరా తీయగా 14 వారాలుగా రావాల్సిన వేతనాలు త్వరగా వచ్చేలా పై అధికారులతో మాట్లాడుతున్నారని పీడీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వామా అధికారి చంద్రశేఖర్ రాజు, ఏపీఓ జ్యోతి, సుధీర్ రెడ్డి, దొరసాలమ్మ పాల్గొన్నారు.

కూలీలందరికీ పనులు కల్పించాలి: పిడి శ్రీనివాస ప్రసాద్

వెంకటగిరి, ఆగస్టు 26, ప్రభాతవార్త

మండలం వల్లివేడులో 9వ బెటాలియన్ దగ్గర జరుగుతున్న ఊట చెరువు పనులను డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్ మంగవారం నాడు ఆకస్మిక తనిఖీ చేశారు. కూలీల సంఖ్య పెంచాలని, సగటు కూలీ 307రూపాయలు వచ్చేలా పనులు చేయించాలని సిబ్బందిని ఆదేశించారు. రైతులను హార్టికల్చర్,ఇతర వ్యక్తిగత పనులకు ప్రోత్సహించాలని వారి తలసరి ఆదాయం పెరిగేందుకు కృషి చేయాలని తెలిపారు. పని చేసే అన్ని కుటుంబాలకు 100రోజులు పూర్తి చేయించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ రిజిస్టర్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పెండింగ్ వేతనాలు గురించి కూలీలు ఆరా తీయగా 14 వారాలుగా రావాల్సిన వేతనాలు త్వరగా వచ్చేలా పై అధికారులతో మాట్లాడుతున్నారని పీడీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వామా అధికారి చంద్రశేఖర్ రాజు, ఏపీఓ కృష్ణయ్య, మునిశేఖర్, టెక్నికల్ సహాయకులు వెంకయ్య, మల్లికార్జున, ఫీల్డ్ అసిస్టెంట్ జయరామయ్య పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ విధుల నుంచి తొలగింపు

కోట,ఆగస్టు 26 ప్రభాతవార్త

మహాత్మగాంధీజాతీయ ఉపాధిహామీ పథకంలో భాగంగా కోట పంచాయతీలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ పద్మను ప్రభుత్వం తొలగించిందని ఎంపిడివో వేణు చెప్పారు.ఆమేరకు జిల్లా ప్రాజెక్ట్ కార్యాలయాలం నుంచి మండల కార్యాలయాలంకు ఉత్తర్వులు వచ్చాయని పేర్కొన్నారు. ఆమె పై గతంలో అనేక ఆరోపణులు వచ్చాయన్నారు. అధికారులు విచారణ జరిపి అనంతరం ఆమెను ఉద్యోగం నుంచి శాశ్వతంగా తోలిగిండం జరిగిందన్నారు.

సామాజిక సమస్యలు నివారణ చర్యలపై అవగాహన

గూడూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త

చట్టపరమైన హక్కులు సామాజిక సమస్యలు నివారణ చర్యలపై అవగాహన కలిగి ఉండాలని సివిల్ జడ్జి బి. రాజేష్ పేర్కొన్నారు. మంగళవారం ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యులతో కలిసి చెన్నూరు దళితవాడ, ఎస్టీ కాలనీలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ప్రధానంగా షెడ్యూల్డ్ కాస్ట్‌లు, షెడ్యూల్డ్ ట్రైబ్స్(అత్యాచార నివారణ) చట్టం, బాల్యవివాహాలు నిర్మూలన, అల్పవయసులో గర్భధారణ, దాని పరిణామాలు గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి సులోచన, అట్రోసిటీస్ సభ్యులు పార్వతయ్య, తాజుద్దీన్, మండల లీగ్‌సర్వీస్‌ఎయిడ్‌సభ్యులు కోటేశ్వర రావు పాల్గొన్నారు.

సిద్ధి వినాయక గోసంరక్షణ ట్రస్ట్‌కు మూడు లక్షలు విరాళం

కాణిపాకం, ఆగస్టు 26 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవుతున్న శ్రీసిద్ధి వినాయక గోసంరక్షణ ట్రస్ట్‌కు ఓ భక్తురాలు మంగళవారం మూడు లక్షల రూపాయలను విరాళంగా అందించారు. ఈమేరకు కైకలూరుకు చెందిన మాధవి అనే భక్తురాలు మూడు లక్షల రూపాయలను ఈపథకానికి విరాళంగా అందజేశారు. ఈమొతాన్ని దాతలు కుటుంబసభ్యులతో కలసి ఆలయ సూపరెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడులకు అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు. అలాగె దేవస్థానంలో అమలవుతున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి భక్తుడు మంగళవారం లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమేరకు బెంగుళూరుకు చెందిన బాబు అనే భక్తుడు నిత్యాన్నదానంకు 1,00,116 రూపాయలను విరాళంగా అందజేశారు. దాతలు విరాళ మొత్తాన్ని దాతలు ఆలయ సూపరెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడులకు అందజేశారు.

మట్టి వినాయకుడిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం.. కమిషనర్ ఎన్.మౌర్య

తిరుపతి కార్పొరేషన్, ఆగస్టు 26, ప్రభాతవార్త

మట్టి వినాయకుడిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందామని కమిషనర్ ఎన్. మౌర్య పేర్కొన్నారు. మట్టి, పత్రి తదితరాలతో తయారు చేసిన వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపు నిచ్చారు. మంగళవారం నగరంలోని ఏజీఎస్ కళాశాల ప్రాంగణంలో వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు తయారీపై స్కూల్ విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కమిషనర్ ఎన్.మౌర్య పాల్గొని చిట్టి చేతులతో చేసిన మట్టి విగ్రహాలను పరిశీలించి, పోటీలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లతో పాటు పూల మొక్కలను అందజేశారు. ఈ పోటీలో సుమారు 700 మంది విద్యార్థులు పాల్గొని, చిట్టి చేతులతో మట్టి విగ్రహాలు చేసి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాసులు, బోర్డు సభ్యులు భానుప్రకాష్ రెడ్డి, సభ్యులు గుండాల గోపీనాథ్ రెడ్డి, నవీన్‌కుమార్ రెడ్డి, వివిధపాఠశాలల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

వినాయక చవితి సందడి

కోట,ఆగస్టు 26 ప్రభాతవార్త

కోట మండలంలోని వినాయక చవితి సందడి మొదలైంది.కోట,విద్యాగనర్‌ల్లో రోడ్లు వెంట ఎక్కడ చూసినా గణనాధుని విగ్రహాలను విక్రయించేందుకు సిద్ధం చేసి ఉంచారు. భక్తులు ఒక రోజు ముందుగానే విగ్రహాలు పత్రి కొనుగోళ్లు చేస్తుండటంతో రద్దీ నెలకొంది. కోట,విద్యానగర్‌ల్లో మట్టితో తయారు చేసిన గణనాధుడి బొమ్మలను పోటాపోటీగా విక్రయాలు జరిపారు. ఉద్యోగులు ఎగబడి కొనుగలు చేశారు.

నిబంధనల మేరకే వినాయక చవితి ఉత్సవాలు:డియస్‌పి

నాయుడుపేట ఆగస్టు 26 ప్రభాతవార్త

ప్రభుత్వ నిబంధనల మేరకే గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించాలని నాయుడుపేట డియస్‌పి చెంచుబాబు తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో మంగళవారం నాయుడుపేట డివిజనల్ కార్యాలయంలో వినాయక చవితి కమిటి సభ్యులకు సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా డిఎస్‌పి చెంచుబాబు మాట్లడుతూ గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు ప్రభుత్వ నిబంధనల మెరకు నిర్వహించాలన్నారు. అనంతరం వినాయక చవితి ఉత్సవాల్లో తీసుకోవాల్సిన జాగ్రర్తలపై పలుసూచనలు,సలహాలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో సిఐ బాబి,ఎస్సై ఆదిలక్ష్మి,ఉత్సవ కమిటి సభ్యులు పాల్గోన్నారు.

నేడు కాణిపాకం ఆలయంలో అత్రాలయ దర్శనాల రద్దు

కాణిపాకం, ఆగస్టు 26 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో వినాయకచవితి సందర్భంగా భక్తులకు అంత్రాలయ దర్శనాలను రద్దు చేసినట్లు ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్ తెలిపారు. వినాయకచవితి సందర్భంగా స్వామివారి దర్శనార్థం అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశమున్నందున సామాన్య భక్తులందరికి త్వరితిగతిన స్వామివారి దర్శనం కల్పించేందుకు వీలుగా చర్యలు తీసుకున్నందున అంత్రాలయ దర్శనాలను రద్దు చేసినట్లు తెలిపారు. కావున భక్తులు దేవస్థానం వారికి సహకరించాలని ఈఓ పెంచల కిషోర్ కోరారు.

335 మందితో కాణిపాకం బ్రహ్మోత్సవాలకు బందోబస్తు

-చిత్తూరు రూరల్ వెస్ట్ సీఐ శ్రీధర్‌నాయుడు

కాణిపాకం, ఆగస్టు 26 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో జరుగనున్న స్వామివారి బ్రహ్మోత్సవాలకు జిల్లా ఎస్పీ మణికంఠచందోలు, ఏఎస్పీ రాజశేఖర్‌బాబుల ఆధ్వర్యంలో 335 మంది సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు చిత్తూరు రూరల్ వెస్ట్ సీఐ శ్రీధర్‌నాయుడు తెలిపారు. శుక్రవారం చిత్తూరు డీఎస్పీ సాయినాథ్, సీఐ శ్రీధర్‌నాయుడు చిత్తూరు సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ సిబ్బందికి కాణిపాకంలో బ్రహ్మోత్సవ విధులను కేటాయించారు. ఆయన 'ప్రభాతవార్త' తో మాట్లాడుతూ ఉత్సవాలను ప్రశాంతంగా సజావుగా నిర్వహించడానికి భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ముగ్గురు డీఎస్పీలు, 11 మంది సీఐలు, 24 మంది ఎస్ఐలు, 63 మంది ఏఎస్సైలు, 96 మంది కానిస్టేబుల్‌లు,30 మంది మహిళా పోలీసులు, 40 మంది హోంగార్డులు, 20 మంది స్పెషల్‌పార్టీ పోలీసులతో పాటు బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

వ్యాధులు ప్రబలకుండా దోమల కట్టడికి పక్కా చర్యలు

చిత్తూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త:

చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దోమ కాటు వల్ల వ్యాధులు వ్యాప్తి చెందకుండా పక్కా చర్యలకు శ్రీకారం చుట్టినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధారాణి, మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్‌లు పేర్కొన్నారు. చిత్తూరు గంగినేని చెరువులో మంగళవారం డిఎంహెచ్ఓ డాక్టర్ సుధారాణి, మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్‌లు గంబూసియా చేప పిల్లలను విడిచారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ సుధారాణి మాట్లాడుతూ కీటక జనీత వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, ఫైలేరియా, మెదడువాపువ్యాధులు నీరు నిల్వ వున్న ప్రాంతాల్లో దోమ లార్వాలు వృద్ధి చెంది దోమలుగా తయారై వ్యాప్తి చెందుతాయన్నారు. అయితే గంబూసియా చేపలు దోమ లార్వాలను భుజించి దోమల పెరుగులను కట్టడి చేస్తాయన్నారు. గంగినేని చెరువుతో పాటు కట్టమంచి చెరువు, బండపల్లి చెరువు, దుర్గానగర్‌కాలనీ చెరువు, కొంగారెడ్డిపల్లి, వైఎస్ఆర్ నగర్, రోసినగర్, ప్రశాంత్‌నగర్ ప్రాంతాల్లో గంబూసియా చేప పిల్లలను వదలినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ వేణుగోపాల్, మున్సిపల్ హెల్త్‌ఆఫీసర్ డాక్టర్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి కాకాణిని కలిసిన మండల వైసీపీ నేతలు

పెళ్లకూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త :

మాజీ మంత్రి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డిని మరియు వైయస్సార్సీపి మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు కాకాణి పూజితలను సూళ్లూరుపేట నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్యతో కలిసి పెళ్లకూరు మండలం వైసీపీ నేతలు మాజీ ఎన్డి సి సి బి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి సమక్షంలో నెల్లూరు నగరంలోని పొదలకూరు రోడ్ లో ఉన్న జిల్లా వైసీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం పోలీసులను దుర్భాష లాడిన శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడుపై వేదయపాలెం పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నేతలు కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి తో పాటు జడ్పిటిసి సభ్యులు నన్నం ప్రిస్కిల్లా కరణం రఘు నాయుడు ఎల్లు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలంపై సస్పెండ్స్‌ను ఎత్తి వేయండి :

మంత్రులకు టిడిపి నాయకుల వినతి

నారాయణవనం, ఆగస్టు 26 ప్రభాతవార్త : సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంపై విధించిన సస్పెండ్స్‌ను ఎత్తివేయడానికి సహకరించాలని మంగళవారం రేణిగుంటలోని వై కన్వన్షన్ హాల్‌లో జరిగిన తిరుపతి పార్లమెంట్ త్రిసభ్య కమిటీ మంత్రులకు సత్యవేడు నియోజకవర్గంలోని ఎమ్మెల్యే వర్గం ఫిర్యాదు చేశారు. సుమారు అరగంటల పాటు త్రిసభ్య కమిటీలోని మంత్రుల సవిత, మంతెన రామరాజు, బుచ్చి రామ్‌ప్రసాద్‌లతో చర్చించారు. 2024లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సత్యవేడు నియోజకవర్గం నుంచి కొంతమంది టిడిపి నాయకులు టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన కోనేటి ఆదిమూలంకు వ్యతిరేకంగా పని చేసి, ప్రస్తుతం టిడిపి అధికారంలోకి రావడంతో వారే ముందున్నారన్నారు. ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ వున్న కూరపాటి శంకర్‌రెడ్డి కూడా అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి ద్రోహం చేసిన వారిని వెంటేసుకొని కార్యక్రమాలు చేయడం పద్ధతికాదన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపిలు పి గోవిందస్వామి, ఎపి భక్తవత్సలం, మురళి, సుబ్రమణ్యం, మార్కెటింగ్ కమిటీ మాజీ అధ్యక్షులు ఇళంగోవన్‌రెడ్డి, నాయకలు పద్దురాజు, కెవిస్‌రవిరెడ్డి, మాణిక్యంరెడ్డి, గాండ్ల శివకుమార్, బాలమురుగన్‌రెడ్డి, అయ్యప్ప, సర్పంచ్ బాలాజీ, ఆరుముగం, టి ఊరప్ప, కె సుధాబాబు, రమేష్‌బాబు, దేవరాజులు, సుబ్రమణ్యం, ఎస్ఎం సురేష్, అన్బు, నాగయ్య, ఇంకా అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

లంబోదరుని జయంతి వేడుకలకు సిద్ధం

పెళ్లకూరు ఆగస్టు 26 ప్రభాతవార్త

శివపార్వతుల ముద్దుల తనయుడు బొజ్జ గణపయ్య జయంతి వేడుకలకు మండలంలోని అన్ని గ్రామాలలో వినాయక మండపాలు సర్వం సిద్ధం అయ్యాయి. పోలీస్ శాఖ వారు ముందుగానే వినాయక చవితి నిర్వాహక కమిటీ సభ్యులకు మార్గదర్శకాలను తెలియజేయడంతో దానికి అనుగుణంగా నిర్వాహకులు ఏర్పాట్లు సిద్ధం చేసుకున్నారు. మండపాలు వద్ద ఎలాంటి అల్లర్లు ఆటంకాలు జరిగిన నిర్వహకులదే బాధ్యత అని తెలియజేయడంతొ యువకులందరూ సమన్వయంతో ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

ఇరుగుళం హైస్కూలును సందర్శించిన డానియేలి చైర్మన్

తమ కంపెనీ ద్వారా కల్పించిన వివిధ విద్యా సదుపాయాల పరిశీలన

సత్యవేడు, ఆగస్టు 26 ప్రభాతవార్త:

శ్రీసిటీలోని మెట్రో రైళ్ళ తయారీ పరిశ్రమ డానియేలి చైర్మన్ మారేస్చి డానియేలి అన్నా మంగళవారం ఇరుగుళం జడ్పీ హైస్కూలును సందర్శించారు. తన శ్రీసిటీ పర్యటనలో భాగంగా ఆమె ఇక్కడకు విచ్చేశారు. శ్రీసిటీ ఫౌండేషన్ సహకారంతో స్కూలులో తమ కంపెనీ చేపట్టిన కార్పొరేట్ సామాజిక బాధ్యత(సీఎస్ఆర్) పనులను పరిశీలించారు. తాము కల్పించిన వివిధ సదుపాయాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. 2015,2020 మధ్య డానియేలి కంపెనీ సీఎస్ఆర్ కార్యక్రమాల్లో ఇరుగుళం జడ్పీ హైస్కూలుకు సుమారు 60 లక్షలు వెచ్చించింది. ఇందులో తరగతి గదుల నిర్మాణం, పాఠశాల భవనాల మరమ్మతులు, ఫర్నిచర్ ఏర్పాటు సబ్ మెర్సిబుల్ మోటారుతో సహా బోరువెల్ ఏర్పాటు, ఆర్‌వో ప్లాంటు ఏర్పాటు, ఇరుగుళం ప్రాథమిక పాఠశాలలో తరగతి గదుల మరమ్మతులు ఉన్నాయి. పర్యటనకు విచ్చేసిన మారేస్చి డానియేలి అన్నాకు శ్రీసిటీ డైరెక్టర్(సీఎస్ఆర్0 నిరీషా సన్నారెడ్డి, ఇరుగుళం జడ్పీ హైస్కూలు ప్రధానోపాధ్యాయురాలు చినబాబు సాదర స్వాగతం పలికారు. ఆమెతో పాటు డానియేలి ఇండియా ఉన్నతాధికారులు సీఎఫ్‌వో(హెచ్‌క్యూ) అంబ్రోసినో డొమెనికో, సీవోవో శ్రీనివాసరావు, సీఎఫ్‌వో రాజేష్ సిహారియాకుమార్, హెచ్ఆర్ సైమన్ సైజు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

చిగురువాడలో స్మార్ట్ కార్డులు పంపిణి

తిరుపతిరూరల్,ఆగస్టు26 ప్రభాతవార్త:

కూటమి ప్రభుత్వం లబ్దిదారులకు మరింత మెరుగైన సేవలు అందించుటకు స్మార్ట్ రేషన్ కార్డులు పంఫిణి చేస్తుందని చిగురువాడ గ్రామ సర్పంచ్ ముచ్చేలి ప్రదీప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మంగళవారం తిరుపతిరూరల్ చిగురువాడ గ్రామ పంచాయతీలో స్మార్ట్ రేషన్ కార్డులు పంఫిణి చేసారు. ఈ కార్యక్రమంలో క్యూఆర్ కోడ్ ఆధారంగా లబ్దిదారులకు రేషన్ సరుకులు పొందవచ్చనని తెలిపారు. ప్రజా పంఫిణి వ్యవస్థలో లబ్దిదారులకు మెరుగైన పారదర్శక సేవలు అందించుటకు స్మార్ట్ రేషన్